68 SRO కోదాడ వద్ద నమోదైన నమోదిత డాక్యుమెంట్ నం.286/1985 తేది: 21.02.1985 ప్రకారం **శ్రీ మాతా ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్** పేరున గల ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, కోదాడ (మండలం), మేళ్ళచెరువు (గ్రామం) వద్ద గల సర్వే నం. 449/ఇ లో ఎ. 1.15 గుంటల విస్తీర్ణపు భూమి మొత్తం **మరియు సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నం. 448లో భూమి, **తూర్పు:** విక్రయదారుల భూమి, **దక్షిణం:** బి.పచ్చా & ఇతరుల భూమి, **పడమర:** కొనుగోలు దారు భూమి

69) SRO కోదాడ వద్ద నమోదైన నమోదిత డాక్యుమెంట్ నం.39/1992 తేది: 08.01.1992 ప్రకారం **శ్రీ మాతా ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్** పేరున గల ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, కోదాడ (మండలం), మేళ్ళచెరువు (గ్రామం) వద్ద గల సర్వే నం. 1078/ఎ1 లో ఎ. 1.04 1/2 గుంటల విస్తీర్ణపు భూమి మొత్తం **మరియు సరిహద్దులు: ఉత్తరం:** ఎస్ ఐతం రాజు & వీరయ్య భూమి, **తూర్పు:** విక్రయదారుల మిగిలిన భూమి, **దక్షిణం:** కొనుగోలు దారు భూమి, **పడమర:** కొనుగోలు దారు భూమి

70) SRO కోదాడ వద్ద నమోదైన నమోదిత డాక్యుమెంట్ నం. 38/1992 తేది: 08.01.1992 ప్రకారం **శ్రీ మాతా ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్** పేరున గల ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, కోదాడ (మండలం), మేళ్ళచెరువు (గ్రామం) వద్ద గల సర్వే నం. 1076/ఎ లో ఎ. 1.15 3/4 గుంటల విస్తీర్ణపు భూమి మొత్తం **మరియు సరిహద్దులు: ఉత్తరం:** కొనుగోలు దారు భూమి, **తూర్పు:** విక్రయదారు మిగిలిన భూమి, **దక్షిణం:** టి. సైదయ్య భూమి, **పడమర:** కొనుగోలు దారు భూమి

71) SRO కోదాడ వద్ద నమోదైన నమోదిత డాక్యుమెంట్ నం. 5997/1991 తేది: 04.12.1991 ప్రకారం **శ్రీ మాతా ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్** పేరున గల ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, కోదాడ (మండలం), మేళ్ళచెరువు (గ్రామం) వద్ద గల సర్వే నం. 1079/VUU లో ఎ. 1.00 గుంటల విస్తీర్ణపు భూమి మొత్తం **మరియు సరిహద్దులు: ఉత్తరం:** జి. సైదయ్య మరియు బంచరాయ్ భూమి, **తూర్పు:** ఎస్. ఐతం రాజు భూమి, **దక్షిణం:** కొనుగోలు దారు భూమి, **పడమర:** కొనుగోలు దారు భూమి

72) SRO కోదాడ వద్ద నమోదైన నమోదిత డాక్యుమెంట్ నం. 5998/1991 తేది: 04.12.1991 ప్రకారం **శ్రీ మాతా ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్** పేరున గల ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, కోదాడ (మండలం), మేళ్ళచెరువు (గ్రామం) వద్ద గల సర్వే నం. 1079/VUU లో ఎ. 1.15 గుంటల విస్తీర్ణపు భూమి మొత్తం **మరియు సరిహద్దులు: ఉత్తరం:** జి. సైదయ్య భూమి, **తూర్పు:** ఎస్. ఐతం రాజు భూమి, **దక్షిణం:** ఎస్. ఐతంరాజు భూమి, **పడమర:** కొనుగోలు దారు భూమి

73) SRO కోదాడ వద్ద నమోదైన నమోదిత డాక్యుమెంట్ నం. 5999/1991 తేది: 04.12.1991 ప్రకారం **శ్రీ మాతా ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్** పేరున గల ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, కోదాడ (మండలం), మేళ్ళచెరువు (గ్రామం) వద్ద గల సర్వే నం. 1078/ ఎఎ లో ఎ. 1.12 1/4 గుంటల విస్తీర్ణపు భూమి మొత్తం **మరియు సరిహద్దులు: ఉత్తరం:** ఎస్ గురవయ్య భూమి, **తూర్పు:** విక్రయ దారు భూమి, **దక్షిణం:** ఎస్. వీరయ్య భూమి, **పడమర:** కొనుగోలు దారు భూమి

74) SRO కోదాడ వద్ద నమోదైన నమోదిత డాక్యుమెంట్ నం. 40/1992 తేది: 08.01.1992 ప్రకారం **శ్రీ మాతా ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్** పేరున గల ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, కోదాడ (మండలం), మేళ్ళచెరువు (గ్రామం) వద్ద గల సర్వే నం. 1078/ ఎ2 లో ఎ. 0.10 గుంటల విస్తీర్ణపు భూమి మొత్తం **మరియు సరిహద్దులు: ఉత్తరం:** ఎ.ఆదెమ్మ భూమి, **తూర్పు:** విక్రయ దారు భూమి, **దక్షిణం:** కొనుగోలుదారు భూమి, **పడమర:** కొనుగోలు దారు భూమి.

75) SRO కోదాడ వద్ద నమోదైన నమోదిత డాక్యుమెంట్ నం. 4365/1992 తేది: 30.06.1992 ప్రకారం **శ్రీ మాతా ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్** పేరున గల ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, కోదాడ (మండలం), మేళ్ళచెరువు (గ్రామం) వద్ద గల సర్వే నం. 1079/ VU లో ఎ. 2.15 గుంటల విస్తీర్ణపు భూమి మొత్తం **మరియు సరిహద్దులు: ఉత్తరం:** కొనుగోలు దారు భూమి, **తూర్పు:** ఎ.ఆదెమ్మ భూమి, **దక్షిణం:** కొనుగోలుదారు భూమి, **పడమర:** కొనుగోలు దారు భూమి. పై సదరు 14 (క్ర.సం.లు 38 నుండి 51 వరకు) టైటిల్ డీడ్స్ ద్వారా కవర్ చేయబడిన మొత్తం భూమి ఎ. 17.37 1/2 గుంటలు

76) టైటిల్ డీడ్ హోల్డర్ పేరు: శ్రీ కె.ఎస్.ఎన్. రాజు:

ఆస్తి వివరణ: SRO కోదాడ వద్ద నమోదైన నమోదిత డాక్యుమెంట్ నం.2846/2005 తేది: 18.06.2005 ప్రకారం **శ్రీ కె.ఎస్.ఎన్ రాజు** పేరున గల ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, మేళ్లచెరువు (గ్రామం & మండలం) వద్ద గల సర్వే నం. 425 లో ఎ. 40.02 1/2 గుంటల విస్తీర్ణపు మైనింగ్ భూమి మొత్తం **మరియు సరిహద్దులు: ఉత్తరం:** ప్రియదర్శిని సిమెంట్స్ ఆస్తి, **తూర్పు:** ప్రియదర్శిని సిమెంట్స్ ఆస్తి, **దక్షిణం:** పొరుగు వారి ఆస్తి, **పడమర:** పొరుగువారి ఆస్తి

ఇ-వేలం తేది & సమయం: తేది: 07.02.2018, సమయం: మ. 12 గం.నుండి మ.1 గం. వరకు 60 నిమిషాలు. ప్రతిదానికి 5 నిమిషాల అపరిమిత విస్తరణతో

రిజర్వు ధర/బయానా/బిడ్ పెంపుదల: రిజర్వు ధర: రూ. 29,85,00,000/- దీనికంటే తక్కువగా ఆస్తి విక్రయించబడదు.

రిజర్వు ధరలో బయానా (EMD) 10% అనగా రూ. 2,98,50,000/-

పాల్గొనుటకు అభ్యర్థన పత్రం/ కె.వై.సి డాక్యుమెంట్లు/బయానా రుజువు మొదలగు వాటి దాఖలుకు తేది, సమయం: 05.02.2018 లేదా ఆలోగా సా. 5 గం.కు.

బిడ్ పెంపుదల మొత్తం రూ. 5,00,000/-

ఆస్తి తనిఖీ తేది & సమయం: 16.01.2018 నుండి 20.01.2018 వరకు ఉ. 11.00 గం. & సా. 5.00 గం. మధ్య

ఇ-వేలం నియమనిబంధనలు క్రింది విధంగా ఉన్నవి:

1) ఇ-వేలం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అదే ప్రాతిపదిక"పై మరియు "ఆన్‌లైన్"లో నిర్వహించబడును. బ్యాంకు ఆమోదిత సర్వీసు ప్రొవైడర్ **M/s ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, అహ్మదాబాద్** ద్వారా ఇ-వేలం వెబ్ పోర్టల్ **(https://sbi.auctiontiger.net)** వద్ద నిర్వహించబడును. ఆన్‌లైన్ **ఇ-వేలం** బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నియమనిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ వెబ్‌సైట్లు **(a) https://sbi.auctiontiger.net (b) https://tenders.gov.in (c) https://www.sbi.co.in**లలో లభించును.

2) ఈ ఆస్తి ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుటకు ఆసక్తి గల పాల్గొనేవారు శ్రీ మాతా ఎనర్జీ లిమిటెడ్ ఆస్తి ఇ-వేలం అమ్మకంలో కూడా బిడ్ వేయవల్సిందిగా కోరబడుచున్నారు. ఇందుకు సంబంధించి అమ్మకం ప్రకటన ఒకే వార్తాపత్రికలో ఏకకాలంలో ప్రచురించబడినది. ఇంకా చెప్పాలంటే రెండు ఆస్తులకు ఆసక్తి గల బిడ్డర్లచే ఏకకాలంలో మరియు కోట్ చేయబడిన బిడ్ స్థూల మొత్తాలను ప్రామాణికంగా తీసుకొని బిడ్ వేయవలసి ఉంటుంది, అధీకృత అధికారి విచక్షణ మేరకు అమ్మకం నిర్ధారించబడుతుంది.

3) అధీకృత అధికారికి తెలిసిన సమాచారం & పరిజ్ఞానం మేరకు ఆస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు, అయితే వారి బిడ్ దాఖలు చేయుటకు ముందు, ఆస్తిపై ప్రభావితం చూపే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు మరియు వేలమునకు ఉంచిన ఆస్తుల తాకట్టు రుణభారాలు, ఆస్తుల టైటిల్‌కు సంబంధించి వారి సొంత విచారణలు కాగోరు బిడ్డర్లు చేసుకొనవలిసి ఉంటుంది. **ఇ-వేలం** ప్రకటన బ్యాంక్ తరఫున ఎటువంటి నిబద్ధత మరియు ప్రాతినిధ్యం కలిగి ఉండదు మరియు కలిగియున్నట్లుగా భావించరాదు. ఏదేని మూడవ పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏవిధంగా అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు.

4) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశపరచిన నియమాలు/నిబంధనలకు లోబడి విక్రయం ఉంటుంది. ఇ-వేలం ఇతర నియమనిబంధనలు దిగువ వెబ్‌సైట్లు **1. https://sbi.auctiontiger.net, 2. https//:tenders.gov.in, 3. https://www.sbi.co.in**లో లభించును.

5) కాగోరు బిడ్డర్లు తనిఖీ మరియు ఏదేని స్పష్టీకరణల కొరకు అధీకృత అధికారిని ఫోన్ నం. **040-23221861**పై లేదా బ్యాంక్ ఆమోదిత రిజొల్యూషన్ ఏజెంట్ **M/s. గుడ్‌విల్ అసోసియేట్స్**ను సెల్ నం.లు **9949901281 లేదా 9392646293**పై సంప్రదించవచ్చును.

తేది: 01.01.2018, ప్రదేశం: హైదరాబాద్ | **AGM & అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM శాఖ, సికింద్రాబాద్**



నూతన సంవత్సరం పురస్కరించుకుని ఇన్‌చార్జి జేసీ సంధ్యారాణి మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

-వికారాబాద్

మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



మంత్రి మహేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఇన్‌చార్జి జేసీ సంధ్యారాణి, డీటీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, నరోత్తంరెడ్డి

వికారాబాద్ అర్బన్: నూతన సంవత్సరం పురస్కరించుకుని జిల్లాకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర రవాణా మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి జేసీ సంధ్యారాణి, జిల్లా రవాణా శాఖాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, చీమల్‌దరి నరోత్తంరెడ్డి తదితరులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు చెప్పారు.

వ్యాయామ ఉపాధ్యాయుల క్యాలెండర్ ఆవిష్కరణ

వికారాబాద్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించేలా కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అన్నారు. మంగళవారం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018- క్యాలెండర్‌ను ఆమె తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యం వెలికి తీసి మంచి క్రీడాకారులుగా ఎదిగేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.రాజేందర్, సభ్యులు డి.ప్రతాప్‌రెడ్డి, నర్సిములు, శివప్రసాద్, కిష్టయ్య, సరోజ, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో రేణుకాదేవి

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

తాండూరు రూరల్: అనారోగ్యంతో బాధపడుతూ ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన తాండూరు మండలం జినుగుర్తి గ్రామ శివారులోని గుండ్లవాగు సమీపంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. కరన్‌కోట్ ఎస్ఐ-2 రాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని కోటబాస్పల్లి గ్రామానికి చెందిన వడ్డె వెంకటప్ప(60) రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో వెంకటప్ప అనారోగ్యం మరింత పెరగడంతో జీవితంపై విరక్తి చెంది జినుగుర్తి గ్రామ శివారులోని గుండ్లవాగు వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన గ్రామస్థులు మృతుని కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతుని చిన్న కుమారుడు వడ్డె చిన్నా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.



చెట్టుకు ఉరేసుకుకున్న వెంకటప్ప

కారు బోల్తా

అనంతగిరి: అదుపు తప్పి ఓ కారు బోల్తా పడ్డ సంఘటన వికారాబాద్ పట్టణంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. హైద్రాబాద్ నగరానికి చెందిన నలుగురు విద్యార్థులు (టీస్ 09 ఈడబ్ల్యూ 2193) కారులో అనంతగిరికి బయలు దేరారు. వికారాబాద్ పట్టణంలోని రవాణా శాఖ జిల్లా కార్యాలయం వద్దకు వెళ్లగానే అదుపు తప్పి బోల్తా పడింది. కారు పాక్షికంగా దెబ్బతింది. ప్రమాదంలో విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదానికి సంబంధించిన ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.



బోల్తా పడిన కారు

మద్యం తాగి వాహనాలు నడిపిన
10 మందికి జరిమానా

ధారూరు: మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన కేసులో వికారాబాద్ కోర్టు ఏడుగురికి జరిమానా విధించింది. ఎస్ఐ సంతోష్ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. డిసెంబర్ 31 అర్ధరాత్రి రోడ్డుపై మద్యం తాగి వాహనాలు నడుపుతుండగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు ఏడుమంది పట్టుబడగా వారిపై కేసు నమోదు చేసి మంగళవారం కోర్టులో హాజరు పరిచారు. ధారూరుకు చెందిన బ్యాగరీ శ్రీకాంత్, కమ్మరి సాయిరాం, మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన ఎర్రగోళ్ల రవి, గురుదోట్లకు చెందిన సబావత్ శివరాం, రాంపూర్‌తాండాకు చెందిన సబావత్ కిషన్, గోధుమగూడకు చెందిన ప్యాట శేఖర్, వికారాబాద్ మండలం ఎన్కెపల్లికి చెందిన సీహెచ్.రాజులను కోర్టులో హాజరుపర్చగా కోర్టు ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

అనంతగిరి: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష పడిన సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ సురేశ్ తెలిపిన ప్రకారం.. మంగళవారం వికారాబాద్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతూ పత్లావత్ వినోద్, బాలవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు పట్టు పడ్డారు. వీరిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా ముగ్గురికి ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.2వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని ఎస్ఐ తెలిపారు.

ఆరుట్లలో యువకుడి బలవన్మరణం

మంచాల : యువకుడు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మంచాల పోలీస్ స్టేషన్‌పరిధి ఆరుట్లలో మంగళవారం జరిగింది. ఆరుట్ల గ్రామానికి చెందిన అందోజు వేణుగోపాల్‌చారి(25) సాయంత్రం ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో కుటుంబసభ్యులు శుభకార్యం నిమిత్తం బంధువుల ఇంటికి వెళ్లారు. కాగా వేణుగోపాలచారి మృతికి కారణాలు తెలియరాలేదు. మృతుడు ఇటీవలే విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు గ్రామస్థులు చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

దుకాణ సముదాయాలను ఢీకొట్టిన లారీ

కొడంగల్: ప్రమాదవశాత్తు దుకాణ సముదాయాలను లారీ ఢీకొట్టిన సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. సోమవారం రాత్రి అంబేద్కర్ చౌరస్తా సమీపంలో డ్రైవర్ లారీని నిలిపి పని నిమిత్తం సమీపంలోని దుకాణానికి వెళ్లాడు. ఈ క్రమంలో లారీ టైర్‌లో గాలి దిగిపోవడం, హ్యాండ్ బ్రేక్ వేయకపోవడంతో లారీ ఒక్కసారిగా ముందుకు కదిలి పక్కనే దుకాణ సముదాయాల వైపునకు దూసుకువెళ్లింది. రాత్రి సమయం కావడంతో ప్రజలు ఎవరూ అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానికులు క్రేన్ సహాయంతో లారీని రోడ్డుపైకి తీశారు.

మారిన కొడంగల్ రాజకీయం

ఉప ఎన్నిక లేకపోవడంతో చల్లబడిన రాజకీయ వేడి

అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దూసుకువెళ్తున్న టీఆర్ఎస్

పార్టీ జెండాల ఆవిష్కరణతో ముందుకు వెళ్తున్న రేవంత్‌రెడ్డి



అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి మహేందర్‌రెడ్డి

కొడంగల్: గత కొన్ని రోజులుగా రాజకీయం రసవత్తరంగా మారడంతో అందరి చూపు కొడంగల్ వైపే పడింది. ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి తెలుగుదేశం పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా ప్రకటించి రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం మారిపోయింది. ఎమ్మెల్యే రాజీనామా ఆమోదంతో ఉప ఎన్నిక అనివార్యమని భావించిన అధికార పార్టీ టీఆర్ఎస్ నాయకులు కొడంగల్ రాజకీయంపై ప్రత్యేక దృష్టిని సారించారు. ఉప ఎన్నిక వస్తే ఎమ్మెల్యే రేవంత్ రెడ్డిని ఓడించేందుకు సిద్ధం కావాలని స్వయాన ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులు హరీశ్‌రావు, మహేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, జూపల్లికృష్ణారావు, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డిలకు ఆదేశించారు. దీంతో గత కొన్ని రోజులుగా మంత్రులు నియోజకవర్గంలోని 5 మండలాల్లో పర్యటిస్తూ అభివృద్ధి పనులతో పర్యటనలను ముమ్మరం చేశారు. దీంతో పాటు టీడీపీ నుంచి ఎమ్మెల్యే అనుచరులను టీఆర్ఎస్‌లోకి చేర్చుకునేందుకు దృష్టి సారించారు. నియోజకవర్గంలోని రెండు మండలాలు మహబూబ్‌నగర్ పరిధిలోకి మంత్రులు జూపల్లి, లక్ష్మారెడ్డిలు, మూడు మండలాలు బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, కొడంగల్‌పై మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి దృష్టి సారించి టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులను పార్టీలో చేర్చుకోవడంలో సఫలవంయ్యారు. దీంతో ఒక్క సారిగా నియోజక వర్గంలో రాజకీ యం వేడెక్కింది. ఇందుకు ధీటుగా ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలతో పాత, కొత్త నాయకుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఇప్పటి వరకు నియోజకవర్గం లోని దౌల్తాబాద్, బొంరాస్ పేట్, కోస్గి మండలాల్లో జెండా ఆవిష్కరణలతో నాయకులకు భరోసా కల్పించారు. ఇరు పార్టీల నాయకులు గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల వాతావరణాన్ని తలపించారు. ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి రాజీనామాను స్పీకర్‌కు అందించకపోవడంతో ఉప ఎన్నిక రాదని తెలియడంతో నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం చల్లబడింది. అయినా అధికార పార్టీ మంత్రులు తరచూ పలు అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గంలో పర్యటనలు కొనసాగిస్తున్నారు. ఉప ఎన్నిక రాదని తెలిసినా 2019 అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే అధికార పార్టీ టీఆర్ఎస్ పలు అభివృద్ధి కార్యక్రమాలతో కసరత్తులు ప్రారంభించింది. ఇందుకు ధీటుగా ఎమ్మెల్యే పర్యటనలతో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ భరోసా కల్పిస్తున్నారు. ఏది ఏమైనా పదిహేను రోజులుగా రాజకీయ వాతావరణం చల్లబడిందని చెప్పవచ్చు.



కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న రేవంత్‌రెడ్డి

కర్బూజ సాగుపై రైతుల ఆసక్తి



హుసేన్‌పూర్ చెరువులో సాగు చేసిన కర్బూజ

కొడంగల్‌రూరల్: కర్బూజ సాగుపై రైతులు ఆసక్తిని చూపుతున్నారు. మండల పరిధిలోని హుసేన్‌పూర్ గ్రామ సమీపంలో చెరువు భూమిలో ఓ రైతు కర్బూజ పంటను సాగు చేశాడు. గతంలో కర్బూజ పండ్లను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుని వ్యాపారులు విక్రయాలు కొనసాగించేవారు. గత రెండు సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలోని హస్నాబాద్ పెద్ద చెరువు, హుసేన్‌పూర్ చెరువు భూముల్లో కర్బూజ సాగును చేపట్టి విక్రయాలు కొనసాగిస్తున్నారు. అయితే ఈ సంవత్సరం హస్నాబాద్ పెద్ద చెరువులో నీరు పుష్కలంగా వచ్చి చేరడంతో సాగుకు అనుకూలంగా లేకపోయింది. దీంతో హుసేన్‌పూర్ చెరువులో ఓ రైతు కర్బూజ సాగును చేపట్టాడు. కర్బూజ సాగు మంచి దిగుబడిని అందించడంతో పలువురు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.

మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

» నేడు డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ రాక » మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టిని సారించినట్లు మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి, సలీం, ఎస్.ఎం.గౌసన్ అన్నారు. మంగళవారం స్థానిక టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని గుర్తు చేశారు. మైనార్టీల అభివృద్ధిలో భాగంగా మౌజన్‌లు, ఇమామ్‌లకు ప్రతి నెల గౌరవ వేతనంగా రూ.1,000 అందించడం హర్షణీయం అన్నారు. గౌరవ వేతనాన్ని నియోజకవర్గంలోని 81 మస్జిద్‌లలో 162 మంది సేవలు అందించడంతో ఏడాదికి సంబంధించి రూ.12వేల చెక్కును అందించేందుకు బుధవారం ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ కొడంగల్‌కు వస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు షాదీఖాన నిర్మాణానికి రూ.25లక్షలు మంజూర్ కావడంతో త్వరలోనే నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటు పేద ముస్లిం మహిళలకు కుట్టు మిషన్‌లను అందించే కార్యక్రమాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి తదితర అంశాలపై వివరించేందుకు వస్తున్న మహమూద్‌అలీ సమావేశాన్ని బుధవారం స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు నియోజకవర్గంలోని ముస్లింలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మైనార్టీ నాయకులు ముఖ్తార్, ఇంతియాజ్, ఖైసర్, నాయకులు కృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, ముఖ్తార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు





మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

కొడంగల్: నూతన సంవత్సరం పురస్కరించుకొని నియోజకవర్గ టీఆర్ఎస్ నాయకులు మంత్రి పి.మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో స్థానిక టీఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్‌సింగ్ నాయక్ తదితరులు మంత్రి మహేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలపగా ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డికి పార్టీ నాయకులు మధుయాదవ్, భాస్కర్, నారాయణ రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 సంవత్సరం అన్ని రకాలుగా విజయాలతో ముగిసిందని, తిరిగి 2018 సంవత్సరం అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న పార్టీ నాయకులు

దౌల్తాబాద్‌లో..

దౌల్తాబాద్ : ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపినట్లు టీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కోట్లమహిపాల్ తెలిపారు. ఆయనతో పాటు కొడంగల్ మాజీ జడ్పీటీసీ ఏ.భాస్కర్, మధుయాదవ్, కోస్గి ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ హన్మంత్‌రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

వికారాబాద్

'పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి'



వికారాబాద్ అర్బన్: మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని మునిసిపల్ చైర్మన్ సత్యనారాయణ, కమిషనర్ సత్య నారెడ్డిలు అన్నారు. మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పట్ట ణంలోని 9వార్డు ఎన్నెపల్లి, 20వ వార్డు పాతగంజ్‌లో పారిశుద్ధ్య పను లను చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు శ్రీకాంత్, గుణా కర్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభంకాని బీటీ రోడ్డు నిర్మాణ పనులు



హరిదాస్‌పల్లి-చింతకుంట గ్రామాల మధ్య ధ్వంసమైన రోడ్డు

ధారూరు: దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుపడ్డాడన్న సామెతలా మారింది బీటీ రోడ్డు నిర్మాణం కథ. నిధులు లేకనో, నిధులు రాకనో కాదీ సమస్య. కేవలం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే రెండు గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు నిర్మాణం పెద్ద సమస్యగా మారింది. ధ్వంసమైన రోడ్డుపై ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. దీంతో రోడ్డు నిర్మాణ పనుల కోసం వేసిన శిలాఫలకం వెక్కిరిస్తుంది. ధారూరు మండల పరిధిలోని హరిదాస్‌పల్లి, చింతకుంట గ్రామాల మధ్య ఉన్న రోడ్డుపై ఈ పరిస్థితి నెలకొంది. కాగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి వయా హరిదాస్‌పల్లి మీదుగా చింతకుంట వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎంఆర్ఆర్ గ్రాంట్ కింద రూ.65 లక్షలు మంజూరయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణ పనులకు వికారాబాద్ ఎమ్మెల్యే బి.సంజీవరావు 2016,డిసెంబర్ 30న శంకుస్థాపన చేశారు. ఆరు నెలలలోగా రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆ తర్వాత రోడ్డు పనులను కాంట్రాక్టర్ ప్రారంభం చేయలేదు. చింతకుంట, హరిదాస్‌పల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు పలు మార్లు ఇంజనీరింగ్ అధికారులకు మొరపెట్టుకోగా మధ్యలో కాంట్రాక్టర్ రోడ్డు పక్కన మట్టి కుప్పలు పోసి చేతులు దులుపుకున్నారు. ఏడాది గడిచినా బీటీ రోడ్డు నిర్మాణ పనులు ముందుకు సాగటం లేదు. దీంతో ఈ రెండు గ్రామాల ప్రజలు, వాహనదారులు కంకర లేచిన ఈ రోడ్డు పై రాకపోకలు సాగిస్తూ నరకయాతన పడుతున్నారు. వర్షాకాలంలో రోడ్డు బురదగా మారి వాహనాలు దిగబడిపోయాయి. రోడ్డుపై కంకర తేలటంతో వాహనాల టైర్లకు కంకర రాళ్లు గుచ్చుకుపోయి పంక్చర్ అవుతున్నాయి. రోడ్డుపై ఆకస్మాత్తుగా ఆర్టీసీ బస్సును నిలిపివేయటం వల్ల ధారూరు, వికారాబాద్‌కు వెళ్లే పాఠశాల, కళాశాల విద్యార్థులు బస్సుల కోసం హరిదాస్ పల్లి గేటు వరకు నడిచి వెళ్లాల్సి వస్తుంది. ఈ సమస్యను ఇంజనీరింగ్ అధికారులు నేటికీ పట్టించుకోకపోవటం విచారకరమని రెండు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్‌తో చేయించలేకపోవటం ఇంజనీరింగ్ అధికారుల వైఫల్యానికి నిదర్శనమని ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిన ఇంజనీరింగ్ అధికారులు ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని చింతకుంట, హరిదాస్‌పల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు,ప్రజలు కోరుతున్నారు.

అధికారులు,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే



హరిదాస్‌పల్లి గేట్ నుంచి చింతకుంట వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరై ఏడాది గడిచినా పనులు ప్రారంభం కాలేదు. గత డిసెంబర్ 30న ఎంఆర్ఆర్ గ్రాంట్ కింద రోడ్డు నిర్మాణానికి 65 లక్షలు మంజూరైతే రెండు గ్రామాల ప్రజలు సంతోషపడ్డారు. ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రోడ్డు నిర్మాణ పనులు ఇంతవరకు ప్రారంభం కాలేదు. ఈ రోడ్డు పై ప్రతి రోజూ రాకపోకలు జరుపటం నరకంగా మారింది. నిర్మాణ పనుల విషయమై అధికారులను ప్రశ్నిస్తే కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చామని త్వరలో పనులు చేపిస్తామని చెప్పి తప్పించుకుంటున్నారు. కాంట్రాక్టర్‌ను అడిగితే ఇంతకు ముందు చేసిన పనులకు బిల్లులు ఇవ్వనందున రోడ్డు పనులు చేయటం లేదని చెపుతున్నారు. సమస్యను పరిష్కరించేందుకు ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

- పి.వెంకట్‌రెడ్డి,సర్పంచ్ ,చింతకుంట

'ఆర్ఎస్ఎస్ దాడులను ఖండిస్తున్నాం'



నిరసన తెలుపుతున్న నాయకులు

వికారాబాద్ అర్బన్: జనవరి 1న శౌర్య దినోత్సవంగా అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తుంటే కొందరు ఆర్ఎస్ఎస్ గుండాలు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. మహిపాల్, టీ మాస్ జిల్లా కన్వీనర్ మల్లేశం అన్నారు. మంగళవారం పూణె మాలేగంలో జరిగిన దాడికి నిరసనగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వానికి దళితులు, బలహీన వర్గాలు, బుద్ధి చెపాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్, రాజు, శ్రీనివాస్, మల్లేశం, జంగయ్య, భాస్కర్, వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

వికారాబాద్ అర్బన్: పూడూరు మండలం ఎన్నెపల్లి సమీపంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం అయప్ప పడి పూజను ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ నిర్వహించి అన్నదానం చేపట్టారు. స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప పాటలతో అలరించారు. కార్యక్రమంలో గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోళ్లను పొడిగించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వికారాబాద్ అర్బన్: పరిగి మండలంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లను ఈ నెలాఖరు వరకు పొడిగించాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు యాదయ్య కోరారు. మంగళవారం జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ సంధ్యారాణిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 50 శాతం ధాన్యం రైతులు ఇళ్లలో ఉందని, ఇంకా చాలా వరకు నూర్పిళ్లు కూడా పూర్తి కాలేదన్నారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడు బాబాయ్య, టీ జేపీసీ చైర్మన్ పరిగి నాగేశ్వర్‌లు ఉన్నారు.

విలువలతో కూడిన విద్యావిధానానికి కృషి చేయాలి

వికారాబాద్ రూరల్: విలువలతో కూడిన విద్యావిధానానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అన్నారు. మంగళవారం స్థానిక డీఈవో కార్యాలయంలో తపస్ నూతన సంవత్సర క్యాలెండర్, వాల్‌పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి విలువలను విద్యార్థులలో పెంపొందించాలన్నారు. విద్యార్థులకు విలువలో కూడిన విద్యనందించాలని సూచించారు. తపస్ జిల్లా అధ్యక్షుడు జాక వెంకటేషం మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస్‌రూల్స్‌ను అమలు చేయాలన్నారు. వేసవి సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు చేపట్టి విద్యారంగాన్ని కాపాడాలని, దీర్ఘకాలికంగా అపరిష్కృతం కాని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు ప్యాట మల్లేషం, వసుంధర, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, జిల్లా బాధ్యులు మహేంద్రబహదూర్, సంతోష్, జంగయ్య, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాధికారి

ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ వెంటనే చేయాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మోమిన్‌పేట: ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని టీపీస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రత్నం కోరారు. మంగళవారం మండల వనరుల కార్యాలయ ఆవరణలో నూతన సంవత్సర టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈవో శంకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడు పరమేశ్, ఎంఈవో శంకర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సత్యనారాయణ, కుమార్, వెంకటయ్య, నర్సిములు, హెచ్ఎం వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

కోట్‌పల్లి: విద్యాహక్కు చట్టం 2009, 3 నుండి 18 సంవత్సరాల వయస్సుగల విద్యార్థులకు అమలు పర్చాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వెంకట్‌రత్నం అన్నారు. మంగళవారం కోట్‌పల్లి మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ రూపొందించిన క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాహక్కు చట్టం అమలులో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కరువైందన్నారు. మండల విద్యాధికారి చంద్రప్ప మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిర్మల మల్లేశం, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు మల్లేశం, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, నాయకులు బుచ్చయ్య, శోభారాణి, రాములు, నర్సిములు, అర్చన, మంజుల, నరేందర్, రామకృష్ణ, వెంకటయ్య, నర్సిములు, మునికుమార్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'వికలాంగులపై ప్రభుత్వం చిన్నచూపు'

వికారాబాద్ అర్బన్: ప్రభుత్వం వికలాంగులను చిన్నచూపు చూస్తుందని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనంలో జిల్లా అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగులు సకలాంగులను పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షలు ఇవ్వాలన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. రద్దయినా వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఎలాంటి షరతులు లేకుండా రూ. 5 లక్షల రుణ సదుపాయం కల్పించాలన్నారు. జిల్లాకు ప్రత్యేకంగా వికలాంగుల గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాదయ్య, సలీం, గోపాల్, ప్రశాంత్‌కుమార్, స్వామిదాస్, ఆనంద్ పాల్గొన్నారు.

ముగిసిన భూప్రక్షాళన

అనంతగిరి: మండల పరిధిలోని 43,224 సర్వేనెంబర్లలో 42,521 సర్వేనెంబర్లలో భూ ప్రక్షాళన పూర్తయిందని తహసీల్దార్ చినప్పల నాయుడు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మొత్తం 59, 399 ఎకరాలు మండలంలో భూమి విస్తీర్ణం ఉండగా 57,409 ఎకరాల్లో పట్టాదారులను గుర్తించడం జరిగిందని చెప్పారు. ఇంకా 1999 ఎకరాలు కోర్టుల్లో ఇతర వివాదాల్లో ఉన్నాయన్నారు. ఇందులో 41,097ఎకరాలు వ్యవసాయ పట్టా భూమి ఉండగా లావాణి 744 ఎకరాలు ఉందని చెప్పారు. 1105 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని చెప్పారు. అదే విధంగా సివిల్ కోర్టులలో 509ఎకరాలు, రెవెన్యూ కోర్టులలో 166 ఎకరాలు, అటవీశాఖ వివాదంలో 885 ఎకరాలు అసైన్డ్ పట్టాల బదిలీల్లో 134 ఎకరాలు ఉందని చెప్పారు. కాగా ప్రస్తుతం వివాదాల్లో ఉన్న భూములను పరిశీలించి మిగిలిన భూములను ప్రక్షాళన చేయనున్నట్లు తెలిపారు.

'డిజిటల్ లావాదేవీలను సద్వినియోగం చేసుకోవాలి'

మోమిన్‌పేట: డిజిటల్ లావాదేవీలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి సూచించారు. మంగళవారం పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో ఖాతాదారులకు గో డిజిటల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు, సొసైటీ సభ్యులు డిజిటల్ లావాదేవీలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుభాష్‌గౌడ్, మేనేజర్ మల్లారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, ఐటీ మేనేజర్ శిరీష, అసిస్టెంట్ మేనేజర్ అక్షిత, డైరెక్టర్లు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.



సాగునీటి కోసం నిరసన

- సాగునీటి కార్యాలయం ఎదుట రైతుల వంటావార్పు.
- అక్కంపల్లి గ్రామ రైతుల పొలాలకు జుంటుపల్లి నీరందించాలని ధర్నా
- పురుగుల మందు డబ్బాలతో మహిళ రైతుల నిరసన

తాండూరు : యాలాల మండలం జుంటుపల్లి ప్రాజెక్టులో పుష్కలంగా నీరున్నప్పటికీ అక్కంపల్లి రైతుల పొలాలకు నీరందించకుండా నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మంగళవారం భాదిత రైతులు తమ కుటుంబ సభ్యులతో సహ సాగునీటి తాండూరు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అక్కడే వంటావార్పు చేసుకుని నిరసన తెలిపారు. జుంటుపల్లి ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే అక్కంపల్లి రైతులకు నీరందించాలని కొన్ని నెలలుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదని, కాల్వలు పూడ్చుకుపోయాయని, దీంతో పచ్చగా ఉండే పంట పొలాలు బీడు భూములుగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నీటిని కొంత మంది పైపుల ద్వారా అక్రమంగా నీటిని వాడుకుంటున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పొలాలకు నీరందించకపోతే ఆత్మహత్యలే శరణ్యమంటూ రైతు కుటుంబాలు ఆందోళన చేశారు. కార్యాలయం ముందు క్రిమిసంహారక మందు డబ్బాలు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ ధర్నాకు బీజేపీ సంఘీభావం తెలిపింది. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్, నియోజకవర్గ కన్వీనర్ పూజారి పాండు, పట్టణాధ్యక్షుడు బంట్వారం భద్రేశ్వర్ తదితరులు సంఘీభావం తెలిపారు. అక్కంపల్లి రైతులకు సాగునీరందించకపోవడంపై ఇరిగేషన్ అధికారులను నిలదీశారు. పూడుకుపోయిన కాల్వల్లో మట్టి తీయించి నీరందిస్తామని ఇరిగేషన్ అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఒక రైతు అర ఎకరా నుంచి ఎకరా భూమి ఉన్నందున అట్టి భూమిపైనే ఆధారపడి జీవిస్తున్నందున వారందరికీ సాగునీరందించాలని జిల్లా బీజేపీ కార్యదర్శి యు.రమేష్ డిమాండ్ చేశారు.

ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

- ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు రాయనున్న 3,259 మంది విద్యార్థులు
- జిల్లా ఇంటర్ బోర్డు నోడల్ అధికారిణి అనుసూజ



తాండూరు : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలను జిల్లాలో 3,259 మంది విద్యార్థులు రాయనున్నారని జిల్లా ఇంటర్ బోర్డు నోడల్ అధికారిణి అనుసూజ చెప్పారు. మంగళవారం పరీక్షా కేంద్రాల కోసం వివిధ కళాశాలలను తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నందున జిల్లా వ్యాప్తంగా 24 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రాల ఏర్పాటుకు ల్యాబ్ సౌకర్యాలు, ఫర్నిచర్, గదులు అనుకూలంగా ఉన్నాయా అనే వాటిపై పరిశీలించి ఇంటర్ బోర్డుకు నివేదిస్తామని చెప్పారు. ఈనెల 27న ఎథిక్స్ హ్యూమన్ వ్యాల్యూ, 29న ఎన్విరాన్‌మెంట్, ఫిబ్రవరి 1నుంచి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయని చెప్పారు.

జిల్లా కలెక్టర్‌గా సయ్యద్ ఒమల్ జలీల్

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా సయ్యద్ ఒమల్ జలీల్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న సయ్యద్ ఒమల్ జలీల్‌ను జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌పీ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. 1998 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఒమల్ జలీల్ వరంగల్ సబ్ కలెక్టర్‌గా, జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన దివ్య దేవరాజన్‌ను గత ఏడాది డిసెంబర్ 16న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్‌గా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎం.రఘునందన్‌రావు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్‌గా నియామకమైన సయ్యద్ ఒమల్ జలీల్ రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

విస్తరణేదీ!



- తాండూరు మున్సిపాలిటీ విస్తరణపై మళ్లీ నీలినీడలు
- పెండింగ్‌లోనే దస్త్రం
- ఊరించి...ఉత్తిదేనా...?
- శివారు కాలనీ వాసులకు ఇబ్బందులు ఇంకా తప్పవా..
- కేటీఆర్ హామీ ప్రకటనకే పరిమితమా?
- వ్యతిరేకిస్తున్న శివారు గ్రామాలు
- పట్టణంలోకి విలీనం కాని భూములు
- ఆదాయం కోల్పోతున్న మున్సిపాలిటీ
- అవస్థలు పడుతున్న జనం
- మంత్రి చొరవ చూపాలని బల్దియా ప్రజా ప్రతినిధుల డిమాండ్

"పట్టణ శివారులోని పల్లెలకు పట్టణీకరణ పనులు చేపట్టాలని, పట్టణాలకు మూడు నుంచి ఐదు కిలో మీటర్ల దూరంలో ఉండే శివారు గ్రామాలు కాలనీలను పట్టణాల్లో విలీనం చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలి"...ఇవి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలు.

తాండూరు : మంత్రి కేటీఆర్ ఆదేశాలు అందుకున్న పురపాలక శాఖ ఉన్నతాధికారులు వారం రోజులపాటు అప్పట్లో ప్రతిపాదనలకై హల్‌చల్ చేశారు. పెండింగ్ ఫైల్‌కు మార్గం సుగమం అయిందని, ఆదాయం పెంచుకోవచ్చని అధికారులు ఆశ పడ్డారు. శివారు కాలనీల ప్రజలు సంబర పడిపోయారు. తీరా నెల రోజులు గడిచిపోయినా నేటి వరకు పట్టణ శివారు కాలనీల విలీనం,విస్తరణ, గ్రామాల విలీనంపై ఎలాంటి చర్యలు ప్రారంభం కాలేదు. దీంతో మళ్లీ తాండూరు పట్టణ విస్తరణ పెండింగ్‌లో పడినట్లే. ఎంతో ఆశతో ఎదురు చూసిన పాలకులకు, ప్రజలకు, శివారు కాలనీ వాసులకు నిరాశే కనిపిస్తోంది. తాండూరు పట్టణ శివారు కాలనీల్లో గత రెండు దశాబ్దాల కాలంగా ప్రజలతోపాటు పాలకులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కాలనీలో విలీనం చేయాలంటే ఆయా గ్రామపంచాయతీలను విలీనం చేయాల్సిన పరిస్థితి ఉంది. ప్రస్తుతంవికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పట్టణ విస్తరణకు సంబంధించి ఫైల్ పెండింగ్‌లో ఉంది. మంత్రి కేటీఆర్ ప్రకటనతో ఫైల్‌కు మోక్షం కలుగుతుందని భావించినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాకపోవడంతో ఫైల్ పెండింగ్‌లోనే పడింది. మున్సిపల్ పాలకవర్గం కూడా పట్టణ విస్తర్ణకు తీర్మానం చేస్తూ ఓకే చెప్పిన విషయం విదితమే. జిల్లాలోనే వ్యాపార, వాణిజ్య కేంద్రంగా కొనసాగుతుండటమే కాకుండా డివిజన్ స్థాయి యంత్రాంగం తాండూరులోనే ఉంది.

విస్తరిస్తే పెరగనున్న ఆదాయం

తాండూరు పట్టణాన్ని మరింత విస్తరిస్తే ఆదాయం పెరగనుంది. పట్టణ శివారులోని పలు సర్వేనెంబర్లు విలీనానికి ఎలాంటి ఇబ్బందులు లేకున్నా శివారు గ్రామాల పరిధిలో ఉన్న సర్వేనెంబర్ల విలీనంపైనే పీఠముడి ఉంది. పట్టణ విస్తీర్ణం జరిగితే యాలాల మండల పరిధిలోని కోకట్, రసూల్‌పూర్, రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ కాలనీలు మున్సిపాలిటీలో విలీనం కానున్నాయి. ఇక్కడ కోకట్ గ్రామ పరిధిలోకి పట్టణ శివారులోని సాయిపూర్ ప్రాంతానికి చెందిన పలు సర్వేనెంబర్లు కోకట్ సరిహద్దు గ్రామం కింద ఉన్నాయి. అదేవిధంగా అంతారం, అంతారం గ్రామపంచాయతీ పరిధిలోని అంతారం, పీఎన్ఆర్ నగర్, విజయ్‌నగర్ కాలనీ, ఎన్టీఆర్‌నగర్ కాలనీలున్నాయి. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలోని మల్‌రెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన పలు సర్వేనెంబర్లు అంతారం గ్రామ పంచాయతీకి సరిహద్దు సర్వేనెంబర్లుగా కేటాయించారు. చెనిగేష్‌పూర్ శివారులోని పలు భూములు కూడా పట్టణ ప్రాంతానికి చెందినప్పటికీ రెవెన్యూ రికార్డుల ప్రకారం చెనిగేష్‌పూర్ సరిహద్దు సర్వేనెంబర్లుగా ఉన్నాయి. అంతారం, కోకట్, చెనిగేష్‌పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌లు ఇబ్బడి ముబ్బడిగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులిస్తున్నారు. దీంతో తాండూరు మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండిపడుతోంది. ఈ ప్రాంతంలోని ఇళ్లకు సౌకర్యాలన్నీ మున్సిపాలిటీ వారు కల్పిస్తున్నప్పటికీ రెవెన్యూ భూముల వద్ద సమస్య ఏర్పడుతుంది. లక్షలాది రూపాయలను మున్సిపాలిటీ నష్టపోతుంది. క్రమానుగతంగా పట్టణం విస్తరిస్తున్నప్పటికీ శివారుప్రాంతాలపై మున్సిపాలిటీకి అజమాయిషీ లేకుండా పోయింది. దీంతో అటు పాలకులు, ఇటు అధికారులు ఏం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. పట్టణ విస్తరణ జరిగితే తప్పా ఈ సమస్యకు పరిష్కారం దొరకదు. పట్టణ పరిధిలో అనుమతులు పొందాలంటే సవాలక్ష నిబంధనలున్నాయి. దీంతో ఎలాంటి నిబంధనలు లేని పంచాయతీలకు వెళ్లి అనుమతులు పొందుతున్నారు. ఇక్కడ సరిహద్దు సర్వేనెంబర్లుగా పేర్కొంటూ అనుమతులు పొందేందుకు చాన్స్ ఉండటంతో కాలనీల ప్రజలంతా కోకట్, అంతారం, చెనిగేష్‌పూర్‌లో అనుమతులు పొందుతున్నారు.

భౌగోళికంగా, నైసర్గికంగా కొంత మార్పులు

పట్టణ విస్తర్ణ జరిగితే భౌళికంగం, నైసర్గికంగా, రాజకీయంగా మార్పులకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం తాండూరుమున్సిపాలిటీలో 31 వార్డులున్నాయి. శివారు కాలనీలు, గ్రామాల విలీనమైతే 10 నుంచి 12 వార్డులు కొత్తగా ఏర్పడే అవకాశాలున్నాయి. ముఖ్యంగా పట్టణాలకు ఆనుకుని ఉన్న గ్రామాలను కలుపుకుని ఒక క్రమానుగత పట్టణీకరణ జరిగేందుకు అవసరమైన తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు మంత్రి కేటీఆర్ ఆదేశించిన విషయం విదితమే. ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలను డీ నోటీఫై చేసి చట్టబద్ధంగా వాటిని పురపాలక సంస్థలకు నోటీఫై చేయాల్సి ఉంటుంది. దీంతో రాజకీయంగా కాలనీల అధ్యక్షులతోపాటు కౌన్సిలర్ల స్థానాలు పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా సమస్యలకు ఎక్కడ చెప్పుకోవాలని కాలనీల ప్రజలకు రాజకీయ అవకాశాలు లభిస్తాయి.

శివారు కాలనీలకు మోక్షం ఎప్పుడో

దశాబ్దాల కాలంగా ఆ కాలనీలకు దశ తిరగడం లేదు. కేటీఆర్ ప్రకటనతో అయినా కాలనీలకు మహర్దశ పడుతుందనుకుంటే ఆ దిశగా కూడా చర్యలు ప్రారంభం కాకపోవడంతో తాండూరు పట్టణ శివారులోని రాజీవ్ గృహ కల్ప, ఇందిర కాలనీ, గ్రీన్‌సిటి, అయ్యప్పనగర్, ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రజలు అవస్థలు పడుతున్నారు. మున్సిపాలిటీ విస్తరణ చేపడితే ఈ కాలనీ ప్రజలు సమస్యలు తీరుతాయి.

మంత్రి చొరవ చూపాలి..

పెండింగ్‌లో ఉన్న పట్టణ విస్తరణపై పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించిన నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న మున్సిపాలిటీ విస్తరణపై స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపించాలని మున్సిపల్ పాలకవర్గం కోరుతుంది. కేటీఆర్ ప్రకటించి నెల రోజులు దాటినప్పటికీ ఇందుకు సంబంధించి పెండింగ్ ఫైల్‌కు ఎలాంటి మోక్షం లభించడం లేదు. మంత్రి చొరవ చూపితే తప్పా విస్తరణ జరిగే అవకాశాలు కనిపించడం లేదు.

నేడు మహిళాఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి

అనంతగిరి : భారత దేశంలోనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రీ భాయ్ పూలే జయంతి అయిన జనవరి 3న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని ఆలిండియ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది అంజయ్య డిమాండ్ చేశారు. ఆమె పోరాటం మూలంగానే ప్రస్తుతం మహిళలు స్వేచ్ఛగా విద్యనభ్యశిస్తున్నారని చెప్పారు. అలాంటి మహనీయురాలి జయంతిని జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

'ప్రభుత్వ పాఠశాలలతోనే సమాజ అభివృద్ధి'

నవాబుపేట : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో విద్యాధికారి గోపాల్, టీయూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్, రాములు, మండల ప్రధాన కార్యధర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా న్యూఇయర్ వేడుకలు

కోట్‌పల్లి: వింటేజ్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని వింటేజ్ స్కూల్‌లో ప్రతి తరగతికి స్పెషల్‌గా కేకును తయారు చేయించి పాఠశాలలో న్యూఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధారూరులో ప్రారంభమైన శివదీక్షలు

ధారూరు: మండల పరిధిలోని పలు గ్రామాలలో శివరాత్రికి శివదీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక వీరభద్రేశ్వర ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున ఏడు మంది దీక్షాధారణ చేసి శివస్వాములు అయ్యారు. ఆలయంలో శివలింగానికి వీరభద్రేశ్వర, విఘ్నేశ్వర, సుబ్రమణేశ్వర, పార్వతిమాత, బసవేశ్వర విగ్రహాలకు పూజలు చేశారు. ఆలయ పూజారి చెన్నబసయ్య స్వామి స్వాములకు శివదీక్షాధారణ చేయించి శివమాలలో ధరింపజేశారు. కాగా మండలంలోని పలు గ్రామాలలో శివదీక్షలు చేపట్టారు.

కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

కోట్‌పల్లి: ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ముందుకు వెళ్తుందని పార్టీ మండల అధ్యక్షుడు లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలోని రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా కల్పించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అమర్‌నాథ్‌రావు, టీఆర్ఎస్ నాయకులు పెంటారెడ్డి, ప్రేమ్ కుమార్, యేసు, సోమేశ్వర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేటలో..

నవాబుపేట : విద్యుత్ సమస్యను పరిష్కరిస్తానని చెప్పిన మాట నెరవేర్చిన నాయకుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని జడ్పీటీసీ రాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 24 గంటల విద్యుత్ సరఫరా ద్వారా రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాండురంగారెడ్డి, సర్పంచ్ జంగయ్య, మాజి సర్పంచ్‌లు వెంకటయ్య, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెగ తాగింద్రు!

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

మద్యం వ్యాపారం ఉమ్మడి జిల్లాలో కాసులు కురిపిస్తోంది. ఈసారి రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. ఇటీవల ధరలు పెరిగిన నేపథ్యంలో అమ్మకాలపై ప్రభావం చూపదనుకున్న అధికారుల అంచనాలు తారుమారయ్యాయి. 2016 డిసెంబర్‌లో రూ. 341 కోట్ల విలువైన మద్యం తాగారు. 2017 డిసెంబర్ మాసంలో రూ.408 కోట్లు తాగేశారు. గతేడాది పోల్చుకుని చూస్తే ఈసారి రూ. 67 కోట్లు అధికంగా తాగేయడం జరిగింది. 2016 డిసెంబర్‌లో 5.94 లక్షల కాటన్ల లిక్కర్ అమ్ముడుపోయింది. 2017 డిసెంబర్‌లో 6.99 లక్షల కాటన్ల లిక్కర్ అమ్ముడు పోయింది. అలాగే 2016 డిసెంబర్‌లో 6.60 లక్షల కాటన్ల బీరు అమ్మకాలు జరగగా 2017 డిసెంబర్‌లో 8.45 లక్షల కాటన్ల బీరు అమ్ముడు పోయింది. గత ఏడాదిని పోల్చుకుని చూస్తే ఈసారి 15 శాతం లిక్కర్, 28 శాతం బీర్ కాటన్ల సంఖ్య పెరిగింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మొత్తం 412 మద్యం షాపులున్నాయి. అందులో రంగారెడ్డి జిల్లాలో 187, మేడ్చల్ జిల్లాలో 180, వికారాబాద్ జిల్లాలో 45 మద్యం షాపులున్నాయి. అదేవిధంగా 385 బార్లు కొనసాగుతున్నాయి. 2017 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలకుతూ సంబరాలు చేసుకున్నారు. ప్రధానంగా మద్యం రూపంలో నగదు ఐసు ముక్కలై మద్యంలో కరిగి పోయాయి. సాధారణంగా ఒక రోజు రూ. 11 కోట్ల వరకు అమ్ముడుపోయే మద్యం.... డిసెంబర్ 31 ఒక్క రోజునే రూ.50 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు పేర్కొంటున్నారు. న్యూఇయర్‌కు వారం రోజులు ముందు నుంచే మద్యం అమ్మకాలు ఊపందుకున్నాయి. సంవత్సరమంతా మద్యం ముట్టనివారు కూడా ఈ ఒక్క రోజు తాగడానికి ముందుకొచ్చారు. వచ్చే ఏడాది మద్యం ముట్టబోమని ప్రతిజ్ఞ చేస్తూ డిసెంబర్ 31 రోజున పీకలదాకా తాగారు. ఆ ఒక్కరోజు మద్యం అమ్మకాలు దిమ్మదిరిగేలా ఉంటున్నాయి. ఒక్కో మద్యం దుకాణంలో ప్రతి రోజు లక్షన్నర నుంచి 2 లక్షల అమ్మకాలు జరుగుతాయి. కానీ చివరి రోజు మాత్రం మూడింతలు పెరిగాయి. మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగేందుకు మరో కారణం గ్రామాల్లో బెల్టుషాపులు పెరిగినట్లు తెలుస్తోంది. న్యూఇయర్ సందర్భంగా చివరి రోజున మద్యం దుకాణాలను అర్ధరాత్రి వరకు అనుతించడంతో మద్యంప్రియులు తెగ తాగేశారు.

పాత మద్యం.. కొత్త ధర

ఎక్సైజ్ శాఖ గత డిసెంబర్ 27 నుంచే మద్యం ధరలను పెంచింది. అప్పటికే వైన్‌షాప్‌లలో మద్యం నిల్వలు చేశారు. పాత ధరలకే కొనుగోలు చేసిన మద్యాన్ని నిల్వచేసి కొత్త ధరలకే విక్రయించారు. అయితే మద్యం ధరలు పెంచినప్పటికీ బాటిళ్లపై పాత ఎంఆర్‌పీ ధరలే ఉన్నాయి. దీంతో మద్యంప్రియులు ఆందోళన చెందుతున్నారు. 10 నుంచి 20 శాతం మద్యం ధరలు పెరగడంతో కొత్త సంవత్సరంలో మందుబాబులపై అదనపు భారం పడింది.

పెరిగిన మాంసం విక్రయాలు..

న్యూఇయర్ సందర్భంగా మాంసం విక్రయాలు కూడా పెరిగాయి. మాములు రోజుల్లో మాంసం విక్రయాలు అంతంత మాత్రంగానే ఉంటాయి. డిసెంబర్ 31న రెట్టింపు స్థాయిలో విక్రయాలు జరిగాయి. మటన్ వ్యాపారి ఇతర రోజుల్లో ఒక గొర్రె లేదా మేక మాంసాన్ని మాత్రమే విక్రయిస్తాడు. ఆ రోజు మాత్రం ఐదారు గొర్రెల మాంసాన్ని విక్రయించాడు. రాత్రి 11 గంటల వరకు మాంసం కొనుగోలు జరిగాయి. మటన్ సాధారణంగా రోజుల్లో 10-20 కిలోలు అమ్ముడుపోతుంది. కానీ.. డిసెంబర్ చివరి రోజున మాత్రం 50-60 కేజీల వరకు అమ్ముడుపోయిందని మాంసం దుకాణదారులు స్పష్టం చేస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో దుకాణదారులు ధరలకు కూడా కాస్త పెంచేశారు. కిలో మటన్ రూ.450 నుంచి 490 అమ్ముడు పోయింది. అదనంగా రూ. 40 పెంచేశారు. అలాగే చికెన్ విషయానికి వస్తే.. మామూలు రోజున 20 నుంచి 30 కిలోలు అమ్మేవారు. న్యూ ఇయర్ సందర్భంగా ఒక్క రోజు రూ. 90 నుంచి 100 కిలోలు అమ్ముడు పోయినట్లు చికెన్ నిర్వాహకులు తెలిపారు. కిలో చికెన్ రూ.190 నుంచి రూ. 200 అమ్ముడు పోయింది. మాంసం దుకాణాల్లో పెరిగిన రద్దీ కారణంగా గ్రామాల్లో కొన్ని కుటుంబాలు, సంఘాలు ఉద్యోగులు గ్రూపులుగా ఏర్పడి గొర్రెలను కొనుగోలు చేసి వాటిని కోయించి కుప్పలుగా వేసి పంపకాలు పెట్టారు. నాటు కోళ్ల అమ్మకాలు ఆకాశాన్నంటాయి.



మద్యం షాపు వద్ద రద్దీ (ఫైల్)

ఒక్క రోజే రూ. 50 కోట్లు తాగేశారు

ఎస్వై కురేషి, డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా



డిసెంబర్ మాసం చివరి రోజున ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రూ. 50 కోట్లు తాగేసినట్లు అంచనా. గత ఏడాది కంటే ఈసారి మద్యం అమ్మకాలు పెరిగాయి. వైన్ దుకాణదారులు చాలా వరకు పాత స్టాక్ తీసుకున్నారు. ధరల పెరగడంతో.. కొంత సమస్య నెలకొంది. పాత స్టాక్ అయిపోయాక కొత్త స్టాక్‌ను అందించాలనుకున్నాం. కానీ... సాధ్యపడలేదు.

199 ఎకరాల పరిహారానికి బ్రేక్

- ఫార్మా భూసేకరణలో కొత్త తలనొప్పి
- భూదాన బోర్డు కిరికిరి
- పరిహారం కోర్టులో జమచేయాలని అధికారుల నిర్ణయం!

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఫార్మాసిటీ భూసేకరణలో రెవెన్యూ అధికారులకు కొత్త తలనొప్పులు మొదలయ్యాయి. యాచారం మండలం మేడిపల్లిలోని 199 ఎకరాల భూదానభూముల పరిహారం విషయంలో భూదానబోర్డు మెలిక పెట్టింది. దీంతో రైతులకు పరిహారం చెల్లింపులో బ్రేక్ పడింది. అయితే ఇది భూసేకరణకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో పరిహారం మొత్తాన్ని కోర్టులో జమ చేయాలని అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 20 వేల ఎకరాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న కాలుష్య రహిత ఫార్మాసిటీ కోసం శరవేగంగా భూసేకరణ పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటికే దాదాపు ఏడు వేల ఎకరాలను అధికారులు సేకరించారు. అయితే మేడిపల్లి గ్రామంలో 199 ఎకరాలు భూదాన భూములు ఉన్నాయి. సుమారు వంద మంది రైతులు వీటిని అనుభవిస్తున్నారు. ఈ భూములనూ ఫార్మాసిటీ కోసం సేకరించేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ భూములను కొందరు మాత్రమే సాగు చేస్తున్నారు. మిగిలిన వారు ఖాళీగానే ఉంచారు. వీరంతా తమకూ పరిహారం చెల్లించాలని కోరుతున్నారు. అసైన్డ్‌దారులకు పరిహారం చెల్లిస్తున్నందున తమకూ పరిహారం ఇవ్వాలని వారంతా కోరుతున్నారు. దీనిపై నిర్ణయం తీసుకోవాలని గతంలో అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. అయితే దీనిపై ప్రభుత్వం స్పందించి మీరే తుది నిర్ణయం తీసుకోవాలని జిల్లా అధికార యంత్రాంగానికి సూచించింది. అయితే ఈ భూములను రైతులకు దానం చేసినట్లుగా రికార్డులు సరిగా లేవు.

దీనిపై రెవెన్యూ అధికా రులు భూదాన బోర్డును సంప్రదించారు. అసైన్డ్ భూములు అనుభవిస్తున్న రైతులకు పరిహారం ఇచ్చినట్లే భూదానభూములకూ పరిహారం చెల్లించాలని భావిస్తున్నట్లు తెలిపారు. రైతులకు పరిహారం ఇస్తే తమకు అభ్యంతరం లేదని మాటల్లో చెప్పారు. దీనికి రాత పూర్వకంగా ఆమోదం తెలుపుతూ లేఖ ఇవ్వాలని రెవెన్యూ అధికారులు కోరగా ఇందుకు సరే అన్నారు. అయితే లేఖలో మాత్రం ఈ భూమిపై తమకు ఆసక్తి ఉందని తెలిపారు. అంటే పరిహారం తమకే చెల్లించాలనే విధంగా లేఖ రాశారు. అయితే ఈ భూములపై హక్కులు ఉన్నట్లు పత్రాలు తీసుకురావాలని రెవెన్యూ అధికారులు కోరగా దీనిపై మాత్రం స్పందించలేదు. అయితే రైతులు మాత్రం తమకే పరిహారం దక్కాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. భూదాన బోర్డుకు, రైతుల మధ్య వివాదం నెలకొనడంతో పరిహారం మొత్తాన్ని కోర్టులో జమచేసి వీటిని స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు. కోర్టులో ఎవరికి అనుకూలంగా తీర్పు వస్తే వారు పరిహారం పొందేందుకు ఆస్కారం ఉంటుంది.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

చేవెళ్ల / షాబాద్ : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల, మార్కెట్‌యార్డు, సర్దార్‌నగర్ మార్కెట్‌యార్డుల్లో ఎంపీపీలు బాల్‌రాజ్, జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్లు దేవుని విజయలక్ష్మీశర్వలింగం, శేరిగూడెం వెంకటయ్యతో కలిసి నాఫెడ్ వారి ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కందులకు ప్రభుత్వం మద్దతు ధర రూ. 5250 ఉండగా బోనస్‌గా రూ.200 చెల్లిస్తూ మొత్తం రూ 5450 గా ప్రతి క్వింటాలుకు మద్దతుధరగా నిర్ణయించిందన్నారు. ప్రతి మండలంలో 25 వేల మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రాలను చేవెళ్ల, సర్దార్‌నగర్, షాద్‌నగర్, ఆమనగల్‌లలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గంలో 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వఉంచే విధంగా ప్రతి మండలంలో గోదాములు నిర్మించడం జరిగిందన్నారు. రైతులందరు కందులను ఇక్కడే అమ్ముకోవాలన్నారు. రైతులు ధాన్యం తీసుకొచ్చేముందు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, వీఆర్వో సంతకం, ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కందులను కొనుగోలుచేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ మాసన్నగారి మాణిక్యరెడ్డి, డీసీఎం జిల్లా అధికారులు శివారెడ్డి, పాండురంగం, చేవెళ్ల గోదాం ఇన్‌చార్జి శివారెడ్డి, సర్పంచ్ నర్సింహులు, సీనియర్ నాయకులు దేవుని శర్వలింగం, జడ్పీటీసీ లక్ష్మీరాజేందర్‌గౌడ్, ఎంపీటీసీ మౌనిక, ఎంపీడీవో పద్మావతి, మార్కెటింగ్ శాఖ అధికారులు, వాజిత్, చంద్రయ్య, వెంకటమ్మ, చారి, అధ్యక్షులు మంజుల, నాగమణి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్లలో కందుల కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అన్ని సముదాయాలు ఒకేచోట

- కుల,మత సంక్షేమ భవనాల నిర్మాణాలపై సర్కార్ యోచన
- కోకాపేటలోనే భూకేటాయింపులు
- ప్రజల మధ్య సామరస్యత పెంపు కోసం నిర్ణయం

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా (ప్రతినిధి)

రాష్ట్రంలోని అన్ని కులాలు, మతాలకు సంబంధించిన సంక్షేమ భవనాలను ఒకేచోట నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకు సంబంధించి పలు సంస్థల నుంచి భూకేటాయింపుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తోంది. గండిపేట మండలం కోకాపేటలో ఈ సంస్థలకు భూములు కేటాయించేందుకు దాదాపు నిర్ణయం తీసుకుంది. ఇటీవల ప్రభుత్వం కోకాపేటలోని సర్వేనంబరు 239, 240లో కురుమ, యాదవ సంక్షేమ భవన్‌కు పదెకరాల భూమి కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ భవన నిర్మాణానికి వారం రోజుల కిందట సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. ఇక్కడ ఇంకా ఖాళీ ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండడంతో మిగతా మత, కుల సంస్థలకూ ఇక్కడే భూమి కేటాయించి భవన సముదాయాలను నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి కురుమ, యాదవ సంక్షేమ భవనానికి రాజేంద్రనగర్ బుద్వేల్‌లో స్థలం కేటాయించాలని కురుమ, యాదవ ప్రతినిధులు సీఎంను కోరారు. ఇందుకు ప్రభుత్వం ముందు సానుకూలత తెలిపింది. అయితే తరువాత కోకాపేటలో పదెకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఇస్లామిక్ స్టడీ సెంటర్‌కు ఇక్కడే మరో పదెకరాల స్థలాన్ని కేటాయించాలని దాదాపు నిర్ణయించింది. అలాగే బసవేశ్వర సంక్షేమభవన్‌కు మూడెకరాల స్థలం కావాలని వీర శైవలింగాయత్‌లు కోరుతున్నారు. వీరు శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో స్థలం కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఇపుడు కోకాపేటలో స్థలం కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇక కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న క్రైస్తవ భవన్ నిర్మాణ పనులు కోకాపేటలోనే చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ముదిరాజ్ కమ్యూనిటీ భవన్ నిర్మాణానికి మహేశ్వరం మండలం రావిర్యాలలో అయిదెకరాల స్థలం కావాలని ముదిరాజ్ ప్రతినిధులు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. వీరికీ కోకాపేటలోనే స్థలం కేటాయించాలని నిర్ణయించారు.

ఔటర్‌కు సమీపంలో...

ఔటర్ రింగురోడ్డుకు అతి సమీపంలోనే కోకాపేట భూములు ఉండడంతో కుల, మత సంక్షేమ భవన్‌లకు ఇక్కడ భూములు కేటాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారికి రోడ్డు రవాణాసౌకర్యం ఉంటుందనే ఉద్దేశంతో సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గండిపేట మండలం కోకాపేటలోని సర్వేనంబరు 239,240లలో మొత్తం 534 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. కోకాపేట జంక్షన్, ఔటర్ రింగురోడ్డుకు కేవలం అరకిలో మీటర్ దూరంలోనే ఈ భూములు ఉన్నాయి. వీటిని ప్రభుత్వం 2000 సంవత్సరంలో హెచ్ఎండీఏ (అప్పట్లో హుడా)కు కేటాయించింది. హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్న ఈ భూములను ఇప్పటికే కొన్ని సంస్థలకు కేటాయించింది. ఇక్కడ మొత్తం 534 ఎకరాల ఎకరాలు ఉండగా సర్వేనంబరు 239లో 218 ఎకరాలు, సర్వేనంబరు 240లో 316 ఎకరాల భూమి ఉంది. వీటిలో ఎస్ఈజెడ్, మూవీ టవర్స్, ఇతర సంస్థలకు భూములు కేటాయించగా ఇంకా హెచ్ఎండీఏ వద్ద 202 ఎకరాల భూమి మిగిలి ఉంది. మిగిలిన భూములను కుల, మత సంక్షేమ భవన్‌ల నిర్మాణానికి కేటాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. అన్ని కులాలు, మతాల సంక్షేమ భవన్‌లు ఒకే ప్రాంతంలో ఉంటే ప్రజల మధ్య సామరస్యత పెరుగుతుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.



మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

తాండూరు రూరల్: తాండూరు మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు గుర్రంపల్లి రాందాస్ తదితరులు మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో పలువురు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వ్యర్థాలతో ఇబ్బందులు

రోడ్డుకు ఇరువైపులా నాపరాతి ముక్కలు, సుద్ద



గౌతాపూర్ రోడ్డు మార్గంలో వేసిన నాపరాతి ముక్కల సుద్ద

తాండూరు రూరల్: పాలిషింగ్ యూనిట్ల యాజమానుల వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. రోడ్డు పక్కన ఉన్న నాపరాతి ముక్కలు, సుద్ధ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. నాపరాతి ముక్కల వ్యర్థాల నుంచి వచ్చే దుమ్ము ఇబ్బందుల పాలు చేస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా వ్యర్థాలతో కుచించుకుపోతుంది. రోడ్డు పక్కన వ్యర్థాలను వేయకుండా అరికట్టాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. తాండూరు మండలం కరన్‌కోట్-గౌతాపూర్ రోడ్డు, గౌతాపూర్-చించొళి రోడ్డు మార్గాల పరిసరాల చుట్టు పక్కల నాపరాతి పాలిషింగ్ యూనిట్లు ఉన్నాయి. ఈ పాలిషింగ్ యూనిట్లలో వెలువడిన నాపరాతి ముక్కలు, సుద్ధను యూనిట్ల యజమానులు రోడ్డు పక్కన డంప్ చేయిస్తున్నారు. వ్యర్థాలు రోడ్డు పక్కనే వేయడంతో రోడ్డు కూడా కుచించుకుపోయి ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీ మొత్తంలో ఇక్కడ నాపరాతి యూనిట్లు ఉన్నా వాటి నుంచి వెలువడే వ్యర్ధ పదార్థాలను ఒక ప్రత్యేకం స్థలం ఏర్పాటుచేసుకుని అక్కడే డంప్ చేస్తే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురయ్యేది కాదు. కానీ ఏళ్ల తరబడి ఈ నాపరాతి వ్యర్థాలతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నా అధికారులు, నాపరాతి యజమానులు కానీ వాటి గురించి పట్టించుకోవడం లేదు. వ్యర్ధ పదార్థాలు రోడ్డు పైకి వచ్చి వాటితో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కోసారి నాపరాతి ముక్కలపై వాహనం వెళ్లి కిందపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. సుద్ధ నీరు రోడ్డు పక్కన పారబోయడం ద్వారా ఆ నీరు ఎండిపోయి సుద్ధగా మారి గాలి వచ్చినప్పుడు ఆ పౌడర్ ప్రయాణికుల కళ్లల్లో పడి ప్రయాణికులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజు పాలిషింగ్ యూనిట్ నుంచి వెలువడే వ్యర్థ పదార్థాల నుంచి ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కానీ సంబంధిత అధికారులు మాత్రం తమకు ఏమి సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్ల పక్కన వ్యర్థ పదార్థాలను పార వేయకుండా, ఒక ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేసుకుని అక్కడే డంప్ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

యాలాల: ఉపాధ్యాయ సంఘాలలో పీఆర్టీయూ పెద్ద సంఘంగా ఏర్పడిందని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ సాయన్నగౌడ్ ఆధ్వర్యంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పురుషోత్తంరావు మాట్లాడుతూ పీఆర్టీయూ సంఘానికి టీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ చేదోడు వాదోడుగా ఉంటుందని చెప్పారు. ఎంపీపీ సాయన్నగౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ముందంజలో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సిద్రాల శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ సురేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్.చైర్మన్ అనంతయ్య ముదిరాజ్, దౌలాపూర్ రాములు, బిచ్చన్న, ఎంఈవో సుధాకర్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివకుమార్, పీఆర్టీయూ నాయకులు ఎల్లప్ప, నర్సిరెడ్డితోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ, యూటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ

తాండూరు రూరల్: తాండూరు మండల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ కె.లక్ష్మమ్మ, జడ్పీటీసీ రవీందర్‌గౌడ్ పీఆర్టీయూ, యూటీఎఫ్ ఉపాధ్యాయ క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జగన్మోహన్ రావు, ఎంఈవో వెంకటయ్యగౌడ్, పీఆర్టీయూ నాయకులు నాగప్ప, నర్సిరెడ్డి, యూటీఎఫ్ నాయకులు నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



తాండూరు: పట్టణంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు పటేల్ రవిశంకర్ అయ్యప్పస్వామి పూజలో పాల్గొన్నారు. ఆశ్రమ అయ్యప్పస్వాములు రవిశంకర్‌ను సన్మానించారు. స్వాములు చేపట్టే ఆశ్రమ నిర్మాణానికి ఆర్థికంగా చేయూతనందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

24 గంటల విద్యుత్ రైతులకు వరం



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

యాలాల: వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరా అందించడం వరం లాంటిదని ఎంపీపీ సాయన్నగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన, మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తంరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే మారుమూల గ్రామాలకు కూడా బీటీ రోడ్లు వచ్చాయన్నారు. మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తంరావు మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, పాఠశాల అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ భవనాలు వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. త్వరలోనే బీసీలకు కూడా సబ్ ప్లాన్ ద్వారా న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సిద్రాల శ్రీనివాస్, రైతు సమన్వయ కమిటీ కో-ఆర్డినేటర్ సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అనంతయ్యముదిరాజ్, నాయకులు వడ్డె రాములు, బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద గని తవ్వకాలను నిలిపివేయించిన పోలీసులు



నాపరాతి గని భూమిని పరిశీలిస్తున్న పోలీసులు

తాండూరు రూరల్: వివాదాస్పద గని భూమిలో తవ్వకాలను పోలీసులు నిలిపివేయించారు. తాండూరు మండలం ఓగీపూర్ గ్రామ శివారులోని సర్వేనెంబర్-129/21లో తలారి భీమమ్మకు సంబంధించిన గని భూమిని అదే ప్రాంతానికి చెందిన నాగప్ప, దేవేందర్, శాంతప్పతోపాటు మరికొందరు తమ గని భూమి అని చెబుతూ తవ్వకాలు చేపడుతున్నారు. దీంతో భీమమ్మ కుమారుడు తలారి నర్సింహులు ఈ భూమిపై కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. నర్సింహులు కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఎస్ఐ-2 రాజు స్పందించి కరన్‌కోట్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు యాదగిరి మరొకరు వెళ్లి పనులను నిలిపివేయించారు. కోర్టులో కేసుల కొనసాగుతున్నందున తవ్వకం పనులు నిలిపి వేయాలని, తీర్పు వెలువడిన తర్వాతనే పనులు చేసుకోవాలని తవ్వకాలు చేపడుతున్న నాగప్ప, దేవేందర్, శాంతప్పలకు కానిస్టేబుళ్లు సూచించారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు



మాట్లాడుతున్న ఎంఈవో వెంకటయ్య

తాండూరు రూరల్: సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తప్పవని ఎంఈవో వెంకటయ్య గౌడ్ హెచ్చరించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని ఠాగూర్ హాల్‌లో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని పరీక్షలకు సంసిద్ధులు చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మొగులప్ప, మృత్యుంజయస్వామి పాల్గొన్నారు.

తాండూరులో క్లినిక్, ఆస్పత్రులు 12 గంటల బంద్



మూసి ఉన్న క్లినిక్‌లు

తాండూరు: కేంద్ర ప్రభుత్వ భారత వైద్య మండలి స్థానంలో పొలిటికల్, న్యాయవాదులతో కూడిన జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయంపై మంగళవారం తాండూరులో క్లినిక్‌లు, ఆస్పత్రులు 12 గంటలపాటు మూసి ఉంచారు. ఐఎంఎ పిలుపు మేరకు బంద్ నిర్వహించిన వైద్యులు కేంద్ర నిర్ణయంపై మండిపడ్డారు. తాండూరు ఆర్డీవో వేణుమాధవరావుకు వినతిపత్రం ఇచ్చారు.

నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయుడు

తాండూరు: మండల పరిధిలోని కరన్‌కోట్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి ఉపాధ్యాయులు నర్మద, భారతి, అశ్విని, వాణి, సావిత్రి, రవి, లత తదితరులున్నారు.

బీజేపీలో చేరిన యువకులు

తాండూరు: పట్టణానికి చెందిన 20 మంది యువకులు మంగళవారం బీజేపీ పార్టీలో చేరారు. కొత్తగా బీజేపీలో చేరిన వారిని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి యు.రమేష్, నియోజకవర్గ కన్వీనర్ పూజారి పాండు, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగారం నర్సింహులు, పట్టణ బీజేపీ అధ్యక్షుడు బంట్వారం భద్రేశ్వర్‌లు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

రేపు టీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

తాండూరు: తాండూరు నియోజకవర్గ టీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 4న ఉదయం 11 గంటలకు పట్టణ ఎంపీటీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్టు రాష్ట్ర టీఆర్ఎస్ నాయకులు కరణం పురుషోత్తంరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ సునితారెడ్డి, ఎమ్మెల్సీలు గంగాధర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.



24 గంటల విద్యుత్తు వద్దే వద్దు..!

- 12 గంటలు ఇస్తే చాలు
- భూగర్భ జలం అడుగంటుతోంది
- నిరంతర విద్యుత్తుపై రైతుల మనోగతం

షాద్‌నగర్: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్తును సరఫరా చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతులు పెదవి విరుస్తున్నారు. ఒకప్పుడు విద్యుత్తు సరఫరా కోసం ఆందోళనలు చేస్తూ ఉద్యమించిన రైతులే ఇప్పుడు విద్యుత్తు సరఫరాను తగ్గించమంటున్నారు. నిరంతర విద్యుత్తు సరఫరాతో భూగర్భ జలం అడుగంటి బోర్లు, ఆపై పైర్లు ఎండిపోతాయని అన్నదాతలు భయపడుతున్నారు. 10 నుంచి 12 గంటల పాటు విద్యుత్తును సరఫరా చేస్తే సరిపోతుందని అభిప్రాయపడుతున్నారు. షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రైతులు వర్షాధారం, భూగర్భ జలంపైననే ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులు లేని షాద్‌నగర్ ప్రాంత రైతులు భూగర్భ జలం కోసం విచ్చల విడిగా బోర్లు వేసి, పంటలను సాగుచేస్తున్నారు. ఒకప్పుడు వంద ఫీట్ల లోతు వేస్తే సరిపోను నీరు వచ్చే ప్రాంతంలో సైతం 600 ఫీట్లు వేసినా నీరు రాని పరిస్థితి నెలకొంది. ఒక వైపు భూగర్భ జలం కోసం విచ్చల విడిగా బోర్లు వేసి అప్పుల పాలైన రైతులు, విద్యుత్తు కోసం కూడ రోడ్డు ఎక్కి ఆందోళన చేశారు. అయితే గత వర్షా కాలంలో కురిసిన వర్షాలకు నియోజక వర్గంలోని 80శాతం చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చింది. ఎండిపోయిన బోర్లులో సైతం నీరు పైకి వచ్చింది. ప్రభుత్వం 24 గంటల విద్యుత్తును సరఫరా చేస్తామని ముందుగానే ప్రకటించడంతో పాత విద్యుత్తు పంపుసెట్లకు సైతం మరమ్మతులు చేసి, బోర్ల కింద వరినాట్లు వేస్తున్నారు. నవంబర్ నెలలో ప్రయోగాత్మకంగా 15 రోజుల పాటు 24 గంటల విద్యుత్తును సరఫరా చేశారు. దాంతో బోర్లు నిరంతరం పనిచేశాయి. విద్యుత్తు పంపుసెట్లు నిరంతరంగా పనిచేస్తే భూగర్భ జలం పూర్తిగా పడిపోయి, బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉంటుందని భయపడుతున్నారు. నిరంతర విద్యుత్తుతో పంపుసెట్లు సైతం కాలిపోయే అవకాశాలు అధికమని భావిస్తున్నారు.

12 గంటలు ఇస్తే చాలు



వ్యవసాయానికి 12 గంటలు కరెంటు ఇస్తే సరిపోతుంది. 24 గంటలు ఉంటే భూమిలోని నీళ్లు మొత్తం బయటికి తోడేస్తాయి. కొన్నాళ్లకే బోర్లు ఎండిపోతాయి. ఆ తర్వాత వేసిన పంటలూ ఎండిపోతాయి. గతంలో 9 గంటలు ఇచ్చేవారు. ఇప్పుడు 12 గంటలు ఇస్తే సరిపోతుంది.

- వెంకటయ్య, భీమారం-ఫరూఖ్‌నగర్ మండలం

బోర్లు ఎండిపోతాయి



వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఇస్తే కొన్ని నెలలకే భూమిలోని నీరు అయిపోయి బోర్లు ఎండిపోతాయి. కరెంటు ఉంటుందని అందరు బోర్ల కింద వరినాట్లు వేస్తున్నారు. ఆటో స్టార్టర్లతో బోర్లు నడుస్తూనే ఉంటాయి. బోర్లు నడవడం వల్ల నీరు అయిపోతుంది. పంటలు చేతికి అందకముందే బోర్లు ఎండిపోయి నష్టం జరుగుతుంది. వ్యవసాయానికి 12 గంటలు ఇస్తే సరిపోతుంది.

- ఎర్ర నర్సింలుగౌడ్, నందిగామ

వ్యవసాయానికి 24 గంటలు

కరెంటు సరఫరాతో రైతుల హర్షం

ఇకనుండి వ్యవసాయం పండగే అంటున్న రైతులు

చీకటి బాధలు తొలగిపోయాయని మురిసిపోతున్న వైనం

పెద్దేముల్ : వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకోసం మంచి నిర్ణయం తీసుకున్నారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నిద్రలేని రాత్రులకు ఇక నుండి తాము దూరమవుతున్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ పొలానికి సాగునీరు అందించేందుకు వెల్లి ప్రమాదాల బారినపడ్డవారు కూడా ఉన్నారు. వీటన్నింటిని అదిగమించి వ్యవసాయం పండగలా చేసుకుంటామని రైతులు పేర్కొంటున్నారు.

రాత్రివేళ కష్టాలు ఇక దూరం



వ్యవసాయానికి గత ప్రభుత్వాలు ఉచిత విద్యుత్ ఇచ్చింది. కాని అది పగలు కొంత, రాత్రి కొంత ఇవ్వడం వల్ల పంటకు నీరు పారించేందుకు చాలా ఇబ్బందులు పడ్డాము. కొంత మంది రైతులు రాత్రివేళ పంటకు నీరుపారించేందుకు వెల్లి ప్రమాదాలకు కూడా గురయ్యారు. ఉద్యమాల ఫలితంగా తెలంగాణ ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడంతో తెలంగాణ రైతులకు కష్టాలు తీరిపోయాయి. 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడం వల్ల తమకు అవసరమైన సమయంలో పంటలకు నీరందించే అవకాశం ఏర్పడింది. రాత్రివేళ కష్టాలు ఇకనుండి దూరమయ్యాయి.

- శివకుమార్, మంబాపూర్, పెద్దేముల్ మండలం

సంతోషంగా ఉంది



ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కష్టాలను గుర్తించి 24 గంటలు సాగుకు విద్యుత్ సరఫరా అందిచడం చాలా సంతోషంగా ఉంది. రైతు తమకు కావాల్సిన పంటలు సాగుచేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. చీకటి వేళ రైతులు పడే కష్టాలు ఇక తీరిపోతాయి.

- రామప్ప, బుద్దారం, పెద్దేముల్ మండలం

నాలుగు ఎకరాలు సాగుచేస్తున్నా



వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వడం చాలా సంతోషకరం. నాలుగు ఎకరాలలో క్యాలీఫ్లవర్, క్యారెట్, స్వీట్‌కార్న్ పంటలు పండిస్తున్నాను. వాటికి నీరు పెట్టడానికి ఇంతకు ముందు కరెంట్ ఎప్పుడు వస్తుందా అని పడిగాపులు కాయాల్సి వచ్చేది. ఇపుడు ఆ సమస్య తీరింది. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో అన్న బాధ ఇక లేదు.

- కావలి మల్లేషం, నారాయణ్‌పూర్, వికారాబాద్

సాగుకు 24 గంటల విద్యుత్ సరఫరాపై రైతుల భిన్నాభిప్రాయాలు

కొంచెం ఇష్టం కొంచెం కష్టం



సాగుకు 24 గంటలు విద్యుత్ సరఫరాపై రైతుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాతో తమ కష్టాలు గట్టెక్కాయని కొందరు రైతులు అంటున్నారు. సమస్య తొలగిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని పలువురు కోరుతున్నారు. ఇంకొంత మంది రైతులు నిరంత విద్యుత్ సరఫరాతో ఇబ్బందే అని, అవసరం ఉన్నా లేకున్నా నీరు తోడేస్తారని, దీంతో భూగర్భ జలాలు తగ్గి అసలుకే ఎసరు వస్తుందని పెదవి విరుస్తున్నారు.

విద్యుత్ సమస్య తొలగిపోయింది

పరిగి: వ్యవసాయరంగానికి విద్యుత్ సమస్య ఇక తొలగిపోయింది. కొత్త ఏడాది జనవరి ఒకటి నుంచి వ్యవసాయానికి 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. రైతుల నుంచి మాత్రం మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నారు. రైతుల అభిప్రాయాలు ఏలా ఉన్నప్పటికీ వేళాపాల లేని విద్యుత్ కోతలు రాత్రులు పొలాల వద్ద పడిగాపులు లాంటి సమస్యలు ఇక రైతులకు ఉండవు. దేశంలో ఎక్కడ లేని విధంగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రాంత రైతులు ఇక నుండి రోజులో తమకు అనువైన సమయంలో పొలం దగ్గరకు వెళ్లి బోరు, బావి మోటార్లు నడిపించుకోవచ్చు. రైతులు కూడా స్వచ్ఛందంగా ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. అయితే 24 గంటల నింరతర విద్యుత్‌లో బోర్లు ఎండిపోయే అవకాశం ఉందని కొందరు రైతులు, ఇచ్చే విద్యుత్‌లో నాణ్యతాయుతంగా 12 గంటలు ఇస్తే పరిపోతుందని మరి కొందరు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

12 గంటల నాణ్యతతో ఇస్తే చాలు



నిరంతరాయంగా 12 గంటలు పగలు నాణ్యత గల విద్యుత్‌ను ఇస్తే చాలు. 24 గంటలు ఇవ్వడం ద్వారా బోర్లు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంది. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఇస్తే, తామే స్వయంగా ఆటోస్టార్టర్లను తొలగించుకుంటాం.

- బాబయ్య, మిట్టకోడూరు, పరిగి

పగలు ఇస్తే మేలు



వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల త్రీఫేజ్ విద్యుత్ సరఫరా కంటే పగలు 12 గంటలు సరఫరా చేస్తే మేలు. రాత్రి సమయాల్లో త్రీ ఫేజ్ కరెంట్ సరఫరా చేయడం వల్ల గతంలో మాదిరిగానే బోరుబావులకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది. 24 గంటలు సంతోషకరమైనా పగలు 12 గంటల సరఫరానే మేలు.

- లక్ష్మయ్య, రాంపూర్, కులకచర్ల మండలం

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..



గతంలో 9 గంటల విద్యుత్ సరఫరా ద్వారా బోరు కింద 2 ఎకరాల వరి సాగు చేసేవాన్ని 24 గంటల విద్యుత్ సరఫరా ద్వారా 2 ఎకరాల వరి, మరో 2 ఎకరాలలో వేరు శనగ పంటలు సాగు చేసే వీలు కలిగింది. 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడం ఆనందకరమైన విషయం. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

- అప్సర్‌ఖాన్, బొంరెడ్డిపల్లి, కులకచర్ల మండలం

లో ఓల్టేజీ లేకుండా ఇస్తే చాలు



24 గంటలు ఇవ్వడం ద్వారా భూగర్భజలాలు పూర్తిగా ఇంకిపోయే ప్రమాదం ఉంది. రైతులు ఆశతో పంటలు సాగు చేసినప్పటికీ నింతరంగా నడవడం ద్వారా బోరు మోటార్లు కూడా కాలిపోతాయి. కొంతకాలం తర్వాత బోర్ల నుంచి నీరోచ్చే పరిస్థితి ఉండదు. ఇరవైనాల్గు గంటలు ఇచ్చినా రైతాంగానికి పెద్దగా లాభంలేదు? 12 గంటలు లోవోల్టేజి లేకుండా ఇస్తే చాలు

- శ్రీనివాస్‌రెడ్డి, దోమ

పగటి పూట సరఫరా చేస్తే చాలు



ప్రభుత్వం నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయడంతో భూగర్భజలాలు తగ్గుతాయి. 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం చాలా మంచిదే. కాని భూమిలో నీళ్ల తగ్గే ప్రమాదం ఉంది. భవిష్యత్‌లో నీటి ఇబ్బంది వస్తుంది. ప్రస్తుతం పంటలు సాగు చేస్తుకుంటున్నాం. రైతులకు 24 గంటలు కాకుండా ప్రతి రోజు పగటి పూట విద్యుత్ సరఫరా చేస్తే నీరు వృధా కాదు.

- పెంటరెడ్డి, చేవెళ్ల

నిరంతర సరఫరాతో ఇబ్బందే



ప్రభుత్వం రైతుల కోసం 24గంటల విద్యుత్ సరఫరా చేయడంతో నీటి సమస్య వస్తుంది. నిత్యం బోర్లు ఆన్‌లో ఉండటంతో భూమిలో నీరు పూర్తిగా బయటకు వస్తుంది. దీంతో వేసవిలో నీటి ఇబ్బంది కల్గుతుంది. పగటి పూట 9 గంటలు విద్యుత్‌ను రైతులకు సరఫరా చేస్తే బాగుంటుంది.

మల్లేశ్, చేవెళ్ల

ముందు సాగునీళ్లు వచ్చే ఏర్పాటు చేయాలి



ముందు సాగు నీళ్లు వచ్చే ఏర్పాట్లు చేయకుండా 24 గంటల కరెంటు ఇస్తామంటే ఏం ప్రయోజనం ఉండదు. బోరు బావుల్లో సమృద్ధిగా నీరుంటేనే ఈ కరెంటుతో ఉపయోగం. ప్రభుత్వం డిండి- శివన్నగూడ ప్రాజెక్టుద్వారా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి త్వరితగతిన సాగు నీళ్లు వచ్చేట్లు చూడాలి. నీళ్లలేక వ్యవసాయం చేయలేకనే చాలా మంది రైతులు భూములు అమ్ముకుంట్రు.

- చిన్నగంట లచ్చిరెడ్డి, ఎన్గలగూడ, ఇబ్రహీంపట్నం మండలం

నీళ్లు లేనిది, కరెంట్‌తో ఏం లాభం



ఇక్కడ కాలువలు, నదులు లేవాయే.. ఉన్న బోర్లలోనే చాలా వరకు నీళ్లలేక పనిచేస్తలేవు. అక్కడక్కడ నీళ్లున్న బోర్లు ఆగిఆగి పోస్తున్నయ్.. 24 గంటల కరెంటు ఇస్తామన్నది మంచిదైనా నీళ్లు లేనప్పుడు దీంతో ఉపయోగం ఏమీలేదు. కొద్దిపాటి నీళ్లున్న బోర్లలో ఉన్న నీళ్లకూడా పోయే పరిస్థితి ఉంది. కరువులోఉన్న మన ఏరియాకు ఇది అంత మంచిదేం కాదు.

- ఏరుకొండ అంజయ్య, మంచాల

పొదుపుగా వాడుకోవాలి..



24 గంటల కరెంట్ సరఫరా చేయడం చాలా గొప్ప విషయం. రాత్రి వేళ కరెంట్ సరఫరా చేసేటప్పుడు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చేది. ఇప్పుడు అలాంటి బాధ నుంచి రైతులకు విముక్తి కలిగింది. రైతులు కరెంట్ ఉందని పంటలకు అందించే నీటిని ఎక్కువగా వృధా చేయకుండా భూగర్భ జలాలను పొదుపుగా వాడుకుంటే మంచిది.

- రాంచంద్రారెడ్డి, నారాయణ్‌పూర్ వికారాబాద్ మండలం

పుష్కలంగా నీరందుతోంది



నేను ఎనిమిది ఎకరాలలో క్యాలీఫ్లవర్, టమాట పంటలను సాగు చేస్తున్నాను. ఈ పంటలకు ప్రతిరోజు నీరు ఎక్కువగా అవసరం ఉంటుంది. రోజూ ఒక పంటకు మాత్రమే నీరందించే వాళ్లం. అయితే ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ సరఫరా చేయడంతో ప్రతిరోజు రెండు పంటలకు నీరు పుష్కలంగా అందుతున్నది. ఈ నిర్ణయం రైతులకు ఎంతో సంతోషం కలిగిస్తోంది

- మహేందర్‌రెడ్డి, రైతు, నారాయణ్‌పూర్, వికారాబాద్ మండలం

పడిగాపులు కాసేవాళ్లం



పంటలకు క్రిమిసంహారక మందులు పిచికారి చేయడానికి నీరు చాలా అవసరం అయ్యేది. ఇందుకోసం కరెంట్ ఎప్పుడు వస్తుందా అని పడిగాపులు కాసేవాళ్లం. మందులు పిచికారి చేసేందుకు అవసరమయ్యే నీటిని వాగులు, బావుల వద్దకు వెళ్లి మోసుకురావడం చాలా ఇబ్బందికరంగా ఉండేది. ఇప్పుడు అలాంటి సమస్యలు పరిష్కారమవుతాయి.

- ఎం.వెంకటయ్య, నారాయణ్‌పూర్, వికారాబాద్ మండలం

సంతోషంగా ఉంది



రైతులకు సీఎం కేసీఆర్ 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం చాల సంతోషంగా ఉంది. నిరంతర విద్యుత్ సరఫరాతో రైతులు పంటలు ఎక్కువగా పండించుకుని ఆర్థికంగా లాభం పొందవచ్చు. ప్రభుత్వం ఆటోమెటిక్ స్టాటర్లు తీసివేయమని చెబుతోంది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్‌లో అప్పుడప్పుడు ఫీజలు ఎగిరిపోతుంటాయి, దీంతో బోర్‌మోటార్ పట్టుకుని కాలిపోయే అవకాశం ఉంది.

- ఆంజనేయులు, మండల రైతు సంఘం అధ్యక్షుడు, శామీర్‌పేట.

రైతులకు మేలు..



ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరపరా చేయడమనేది మంచి నిర్ణయం. రైతులుకూడా సంతోషంగా ఉన్నారు. ఇప్పటి వరకు బోరు బావుల్లో నీళ్లున్నా కరెంటు కొరతతో సాగు సరిగా చేయలేకపోయారు. ఇప్పుడా పరిస్థితి లేదు. శేరిగూడ లాంటి చోట్ల చెక్ డ్యాం కింద ఉన్న బోర్లు ఎప్పుడూ ఆగకుండా పోస్తున్నయ్.. సాగు బాగా జరుగుతోంది.

- మొద్దు అంజిరెడ్డి, టీఆర్ఎస్ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
a) Network b) Design
c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
a) C b) Pascal c) Both of Above
d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
a) Networks b) Modules
c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
a) Object b) Inheritance
c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that _______:**
a) Object b) Interface
c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
a) Inheritance b) Object
c) Package d) None of These
9. **SRP stands for:**
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These
10. **OCP stands for:**
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These
11. **LSP stands for:**
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These
12. **DIP stands for:**
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These
13. **ISP stands for:**
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These
14. **OOP was practiced in the:**
a) 1970s b) 1980s
c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
a) 1930s b) 1960s
c) 1950s d) None of These
16. **Full form of DOS:**
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These
17. **DOS file names are restricted to:**
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These
18. **OLE stands for:**
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These
19. **Which shows the name of file:**
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These
20. **Open, Print and Save display on:**
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These
22. **Presentations made on:**
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These
23. **Slides prepares in:**
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These
25. **RDBMS means:**
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These
27. **Full form of IP:**
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These
28. **PPP stands for:**
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These
29. **URL is:**
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These
30. **KVM stands for:**
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These
31. **SAN refers to:**
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These
32. **Full form of COMPUTER is:**
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These
33. **COBOL is:**
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These
34. **Ctrl + A is for:**
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
a) To Italic b) To Redo
c) To Save d) None of These
36. **SIM means:**
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These
37. **CPU is:**
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These
38. **Cable TV network is example of:**
a) MAN b) LAN
c) VAN d) None of These
39. **RAM stands for:**
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These
40. **ROM stands for:**
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These
41. **Which device connects LAN to Internet :**
a) HTML b) Bridge
c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These
43. **What do you do to start the slide show:**
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?

పాఠ్య ప్రణాళిక

1. ఏక కేంద్ర పద్ధతిలో లాభం
   1) అన్ని పాఠ్యాంశాల మధ్య సహసబంధం ఉంటుంది
   2) ఉన్నత పాఠశాలలకు అనుకూలం
   3) మనో వైజ్ఞానికంగా తగినది
   4) రుతువులకు అనుగుణంగా ఉంటుంది
2. శీర్షికా పద్ధతిలో లోపం
   1) విషయాలు ఎక్కువ కాలం గుర్తుండవు
   2) ప్రాథమిక తరగతులకు అనుకూలం కాదు
   3) మనో వైజ్ఞానికంగా తగినది కాదు
   4) పైవన్నీ
3. ఏక కేంద్ర పద్ధతిలో లోపం
   1) మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశపెడతారు
   2) విద్యార్థికి విసుగు రావచ్చు
   3) సమగ్ర జ్ఞానం, పూర్తి అవగాహన కలుగుతుంది
   4) మనో వైజ్ఞానికంగా తగినది
4. శీర్షికా పద్ధతిలో లాభం?
   1) విద్యార్థి మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశ పెడతారు
   2) ఒక విషయంపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది
   3) మనో వైజ్ఞానికంగా తగినది
   4) విషయాలు ఎక్కువ కాలం గుర్తు ఉండవు
5. హంటర్ స్కోరు కార్డులో గరిష్ఠ గణనలు దేనికి కేటాయించారు?
   1) మనో వైజ్ఞానిక ఆధారాలు
   2) అభ్యసన అనుభవాలు
   3) భాషా శైలి 4) విజయ జ్ఞానం
6. పాఠ్యపుస్తకం యాంత్రిక లక్షణం కానిది?
   1) చేతిలో పట్టుకుని వెళ్లే పరిమాణంలో ఉండాలి
   2) వాడిన కాగితం నాణ్యంగా ఉండాలి
   3) ఆకర్షణీయమైన అట్ట, బైండింగ్ ఉండాలి
   4) అక్షరాలు చిన్నవిగా సూక్ష్మంగా ఉండాలి
7. మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను భద్రపరచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా నిర్మాణ సూత్రం?
   1) సమైక్యతా సూత్రం 2) కలుపబడి ఉంటే సూత్రం
   3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
8. కిందివాటిలో రచయిత లక్షణం?
   1) మంచి విద్యార్హత, అనుభవం కలిగి ఉండాలి
   2) విషయంపై పట్టు కలిగి ఉండాలి
   3) మార్పులు చేర్పులు తెలుసుకొని ఉండాలి
   4) పైవన్నీ
9. వస్తువులను సేకరించడం, సైన్స్ క్లబ్ కార్యక్రమాలు వంటి కృత్యాల్లో విద్యార్థులు పాల్గొనేలా అవకాశాన్ని కల్పించే జీవశాస్త్ర ప్రణాళికా సూత్రం?
   1) ఉపయోగితా సూత్రం
   2) సమైక్యతా సూత్రం
   3) విద్యార్థి కేంద్రీకృత సూత్రం
   4) విరామ సమయ సద్వినియోగ సూత్రం
10. నిర్దిష్టమైన పాఠ్య విషయాలను ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను కింది తరగతుల్లో, క్లిష్టమైన విషయాల్లో, పై తరగతుల్లో చెప్పే విధానంలో తయారు చేసిన పాఠ్య ప్రణాళికా పద్ధతి?
    1) అంశాల పద్ధతి 2) యూనిట్ పద్ధతి
    3) భావన పద్ధతి 4) ఏక కేంద్రక పద్ధతి
11. హంటర్ స్కోరు కార్డులో తక్కువ గణనలు దేనికి కేటాయించారు?
    1) రచయిత విద్యాస్థాయి 2) వెల, యాంత్రిక లక్షణాలు
    3) ఉపాధ్యాయుని సహకారం 4) 1, 3
12. హంటర్ స్కోరు కార్డులో భాషా శైలికి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 100 మార్కులు 2) 140 మార్కులు
    3) 110 మార్కులు 4) 120 మార్కులు
13. హంటర్ స్కోరు కార్డులో మనో వైజ్ఞానిక ఆధారాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 1200 మార్కులు 2) 300 మార్కులు
    3) 250 మార్కులు 4) 350 మార్కులు
14. హంటర్ స్కోరు కార్డులో వెల, యాంత్రిక లక్షణాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 100 మార్కులు 2) 150 మార్కులు
    3) 200 మార్కులు 4) 50 మార్కులు
15. హంటర్ స్కోరు కార్డులో ఉపాధ్యాయుని సహకారానికి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 40 మార్కులు 2) 100 మార్కులు
    3) 150 మార్కులు 4) 50 మార్కులు
16. సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?
    1) చారిత్రక పద్ధతి 2) భావనల పద్ధతి
    3) శాఖాంతర పద్ధతి 4) యూనిట్ పద్ధతి
17. శాస్త్ర సత్యాల ఆవిష్కరణలో మలుపులు, శాస్త్రవేత్తల కృషి ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి ద్వారా తెలుస్తుంది?
    1) చారిత్రక 2) శీర్షిక
    3) ఏక కేంద్ర 4) శాఖాంతర
18. శీర్షిక పద్ధతి ఏ సైకాలజి సిద్ధాంతంపై ఆధారపడి తయారు చేశారు?
    1) థార్న్‌డైక్ యత్నదోష సిద్ధాంతం
    2) థార్న్‌డైక్ అభ్యసన సిద్ధాంతం
    3) గెస్టాల్ట్ వాదం
    4) బ్రూనర్ శిక్షణ సిద్ధాంతం

టిఆర్‌టి - 2017



19. జీవ పరిణామం అనే పాఠాన్ని 9వ తరగతిలో ప్రవేశపెట్టి అక్కడే పూర్తి చేశారు. అయితే అది ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏకకేంద్ర
    3) రుతుక్రమ 4) సమైక్య పద్ధతి
20. మనం పీల్చే గాలి అనే పాఠాన్ని 3వ తరగతిలో ప్రవేశపెట్టి 4, 5, 6, 7 తరగతుల్లో చేశారు? అయితే అది ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏక కేంద్ర
    3) రుతు క్రమ 4) సమైక్య
21. కన్ను పనిచేసే విధానాన్ని, కెమెరా పనిచేసే విధానంతో పోల్చి చెప్పడం ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏక కేంద్రక
    3) రుతు క్రమ 4) సమైక్య
22. విద్యార్థుల్లో వివిధ ప్రక్రియా నైపుణ్యాలను పెంపొందింపచేసే పద్ధతి?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
23. విజ్ఞాన శాస్త్ర బోధన ఉద్దేశాల్లో ముఖ్యమైనది 'శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం'. దీనిని పెంపొందింప చేసే పద్ధతి ఏది?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
24. విద్యార్థిని అన్వేషకుడి స్థానంలో ఉంచి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చే పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
25. COPES ముఖ్య ఉద్దేశం?
    1) విద్యార్థి ప్రక్రియలో శిక్షణ ఇవ్వడం
    2) మౌళిక భావనలను పెంపొందించడం
    3) 1, 3 4) విద్యార్థి జ్ఞానాన్ని అందించడం
26. విషయానికి ప్రాధాన్యం ఇవ్వని పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక పద్ధతి 2) ఏక కేంద్రక పద్ధతి
    3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి
27. కరేల్ అనేది ఏ భాషకు చెందిన పదం?
    1) లాటిన్ 2) గ్రీక్
    3) ఫ్రెంచ్ 4) ఆంగ్లం
28. పాఠ్య ప్రణాళిక... విషయం, వనరులు, సామగ్రి, బోధన పద్ధతులు కలిగిన ఒక సంపూర్ణ ఛాయా సామర్థ్యం అని అన్నది?
    1) ఎన్‌ఎస్‌ఎస్‌ఇ ఇయర్ బుక్(1960)
    2) వెన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
    4) స్పియర్స్
29. ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక అన్నది?
    1) ఎన్‌ఎస్‌ఎస్‌ఇ ఇయర్ బుక్ 1960
    2) వెన్నింగ్ హామ్
    3) హిరస్ట్, పీటర్స్ 4) స్పియర్స్
30 'పాఠ్య పుస్తకం బోధనకు ఉపకరించే పుస్తకం' అని అన్నది?
    1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
    3) కొఠారి కమిషన్ 4) వాగేల్
31. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా మెటీరియల్‌ను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనమే కరికులమ్ అని అన్నది?
    1) ఎన్‌ఎస్‌ఎస్‌ఇ ఇయర్ బుక్ 1960
    2) కన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
    4) స్పియర్స్
32. పాఠ్యప్రణాళికను రూపొందించేటప్పుడు అభ్యాసకుని స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావాన్నే దృష్టిలోకి తీసుకోవాలి అని అన్నది?
    1) హిరస్ట్, పీటర్స్ 2) కన్నింగ్ హామ్
    3) జాకబ్ సన్ 4) ఎడ్వర్ట్ విక్టర్
33. విద్యా ప్రణాళికలో పొందుపరచాల్సిన 10 మౌళిక అంశాలను పేర్కొన్నది?
    1) కొఠారి కమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్
    3) జాతీయ విద్యా విధానం-1986
    4) ఈశ్వరీభాయి పటేల్ కమిటీ-1977
34. జాతీయ విద్యా విధానం(1986) ప్రకారం పాఠ్య ప్రణాళికలో 10 మౌళిక అంశాల్లో లేని విషయం?
    1) పరిసరాల పరిరక్షణ 2) శాస్త్రీయ దృక్పథం
    3) సామాజిక వనరుల సద్వినియోగం
    4) చిన్న కుటుంబ భావన
35. 1986 జాతీయ విద్యా విధానం సూచన మేరకు దేశ, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంతెంత శాతం ఉండాలి?
    1) 80, 20 2) 20, 80
    3) 70, 30 4) 50, 50
36. ఉత్తమ పాఠ్యగ్రంథ రచయితకు సంబంధిత సబ్జెక్టును బోధించడంలో కనీసం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉండాలి?
    1) 3 2) 5 3) 7 4) 10
37. విద్యా ప్రణాళిక శిశు కేంద్రీకృతంగా ఉండాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తేవాలని సూచించింది?
    1) కొఠారి కమిషన్
    2) మాధ్యమిక విద్యా కమిషన్
    3) జాతీయ విద్యా విధానం-1986
    4) ఈశ్వరీ భాయి పటేల్ కమిటీ
38. చేయడం ద్వారా నేర్చుకోవడం అనే సూత్రానికి పాఠ్య ప్రణాళిక ప్రాధాన్యత ఇవ్వడం?
    1) కృత్య కేంద్రీకృత సూత్రం
    2) సమైక్యతా సూత్రం
    3) అనుభవ సామర్థ్యం సూత్రం
    4) వ్యవస్థీకరణ సూత్రం
39. సమాజ సంప్రదాయాలను, సంస్కృతిని పరీక్షించి తరవాత తరానికి అందించే విధంగా పాఠ్యప్రణాళిక ఉండటం?
    1) దూరదృష్టి సూత్రం 2) వ్యవస్థీకరణ సూత్రం
    3) పరిరక్షణ సూత్రం 4) సృజనాత్మక సూత్రం
40. ప్రాథమిక ప్రణాళిక భావి జీవితానికి అవసరమైన తర్ఫీదును ఇవ్వడం అనేది?
    1) అనుభవ సామర్థ్య సూత్రం
    2) వ్యవస్థీకరణ సూత్రం
    3) దూరదృష్టి సూత్రం
    4) పరిరక్షణ సూత్రం



ఎ.వెంకటస్వామి
సీనియర్ ఫ్యాకల్టీ


41. ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక, ఉన్నతస్థాయి వరకు తగిన క్రమ సంధానాన్ని ఏర్పరుస్తూ పాఠ్యప్రణాళిక విషయాల కూర్పు, క్రమం ఉండటం?
    1) వ్యవస్థీకరణ సూత్రం
    2) అనుభవ సామర్థ్య సూత్రం
    3) మార్పునకు అనువుగా ఉండటం
    4) ఏదీ కాదు
42. వరుసగా కొన్ని సంవత్సరాలు ఒకే పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసే పద్ధతులు?
    1) శీర్షిక విధానం 2) ఏక కేంద్ర పద్ధతి
    3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియా పద్ధతి
43. 1962-68 అమెరికా అమలు చేసిన (SAPA) Science A Process Approach ఏ పద్ధతికి ఉదాహరణ?
    1) ఏక కేంద్ర 2) చారిత్రక
    3) ప్రక్రియ 4) శీర్షిక
44. అమెరికాలో ప్రవేశపెట్టిన(1969)లో COPES ఏ పద్ధతికి ఆధారం?
    1) ప్రక్రియ పద్ధతి 2) భావన పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) సమైక్య పద్ధతి
45. జీవశాస్త్ర బోధన శాస్త్రీయంగా, ప్రతిభావంతంగా, కచ్చితంగా జరగడానికి తోడ్పడే పద్ధతి?
    1) ప్రక్రియ పద్ధతి 2) భావనా పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) శాఖాంతర పద్ధతి
46. గాంధీజీ ప్రతిపాదించిన బేసిక్ విధానంలోని మూల సూత్రం సహ సంబంధం ఆధారంగా రూపొందించిన పద్ధతి?
    1) ఏక కేంద్ర పద్ధతి 2) భావన పద్ధతి
    3) శాఖాంతర పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి
47. ఏ అంశాన్ని తెలుసుకోకపోతే మరొక అంశం సరిగా అవగాహన చేసుకోవడం సాధ్యం కాదో, ఆ అంశాన్నే మొదట చేర్చి దాని జ్ఞానం ఆధారంతో నేర్చుకోదగిన అంశాన్నే తరవాత అమర్చడం?
    1) భావన పద్ధతి 2) ఏక కేంద్ర పద్ధతి
    3) తార్కి పద్ధతి 4) చారిత్రక పద్ధతి
48. సరళం నుంచి సంక్లిష్టానికి, తెలిసిన విషయాన్నుంచి తెలియని విషయానికి మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలకు అమర్చే పద్ధతి?
    1) భావన పద్ధతి 2) తార్కిక పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) చారిత్రక పద్ధతి
49. రుతువులను, మాసాలను అనుసరించే, ఆయా కాలాల్లో అప్పుడు లభించే వృక్ష, జంతు, జాలాలు వాటి జీవన క్రియల ఆధారంగా పాఠ్య ప్రణాళికను తయారు చేసే పద్ధతి?
    1) తార్కిక క్రమ పద్ధతి 2) చారిత్రక పద్ధతి
    3) భావన పద్ధతి 4) రుతుక్రమ పద్ధతి
50. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌళిక బోధనోపకరణం, మొత్తం తరగతికి ఉపయోగపడుతుంది అని అన్నది?
    1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
    3) కొఠారి కమిషన్ 4) వాగేల్

సమాధానాలు

1) 3	12) 3	23) 2	34) 3	45) 1
2) 4	13) 2	24) 2	35) 1	46) 2
3) 2	14) 1	25) 2	36) 2	47) 3
4) 2	15) 4	26) 4	37) 3	48) 2
5) 1	16) 3	27) 1	38) 1	49) 4
6) 4	17) 1	28) 1	39) 3	50) 1
7) 3	18) 3	29) 4	40) 3	
8) 4	19) 1	30) 2	41) 1	
9) 4	20) 2	31) 2	42) 2	
10) 4	21) 4	32) 3	43) 3	
11) 4	22) 2	33) 3	44) 2	



మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.



రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మర్రివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మర్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్‌అథ్‌మ ▶ ....
2. ర్‌నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్‌బ ▶ ....
4. అథ్‌మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం, నీడ
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू

ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR Inorbit Mall 10.00,1.05,4.10,7.15,10.20
PVR RK Complex బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR Central Mall 10.05,1.25,4.20,7.55,10.50
PVR Froum Mall 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
Cinemas Ameerpet 11.30,1.30,7.45,10.45
Cinemas Shameerpet 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis Sukatpally 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis CCPL Malkajgiri 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis Attapur 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN Multiplex కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

Asian Cinepride మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN Radhika 10.45,1.40,7.35,10.15
ASIAN Shiva Ganga ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

BVK Multiplex 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN Shah Shahenshah చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మికళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజిని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదుర్గ

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS	10.00,3.30,8.40,11.15
PVR	10.40,5.25,8.10,10.50
PVR	బంజారాహిల్స్ - 1.50,10.50
PVR	పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR	10.15,1.35,4.25,8.00,10.50
INOX	ఎ/సి - 2.00,5.20,10.30
INOX	కాచిగూడ - 1.15,7.20
BIG Cinemas AMEERPET	11.15,8.00,10.40
BIG Cinemas SHAMEERPET	శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis	ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis	ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis	10.30,1.20,3.40,7.15
Cine Planet	- 10.40,1.50,4.50,7.40,10.30
MIRAJ	ఎ/సి - 10.45,4.15,11.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN	10.45,1.50,4.50,7.40,10.40
ASIAN CINEPRIDE	11.30,2.45,6.30,9.45
ASIAN	- 11.00,1.50,4.50,7.40
ASIAN	అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA	కాప్రా - 1.50,4.45,7.45
ASIAN	దిల్‌సుఖ్‌నగర్ - 9.00
Cinetown	మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI	సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
MULTIPLEX BVK	11.00,1.45,7.45,10.00
ASIAN SHAH SHAHENSHAH	చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN	10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN	10.50,1.45,4.40,7.30,10.20
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మిశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణబసవేశ్వర - సింధనూర్
శరణబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN	10.40,1.45,4.30,7.40,10.30
ASIAN MULTIPLEX	కూకట్‌పల్లి - 10.40,1.30,7.30
ASIAN	10.30,4.40,7.30,10.30
ASIAN RADHIKA	కాప్రా - 10.35,4.35,10.30
ASIAN SHIVA GANGA	దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM
ASIAN SHAH SHAHENSHAH	చింతల్ - 11.30,6.30
PVR	11.00,4.30,11.00
PVR	బంజారాహిల్స్ 11.00,7.25
PVR	11.30,5.15,11.00
PVR	1000,1.15,4.30,7.45,11.00
PRASADS	ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45
INOX	11.00,2.30,6.00,9.30
INOX	10.00,3.10,10.10,
BIG Cinemas AMEERPET	అమీర్‌పేట - 10.15,1.00,7.20
BIG Cinemas SHAMEERPET	శామీర్‌పేట - 11.00,4.40
Cinépolis	కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
Cinépolis	సిసిపిఎల్ - 10.00,6.40,10.10
Cinépolis	10.30,1.20,7.30,10.45
TIVOLI	- 11.00,4.45,7.40,10.20
Cine Planet	10.35,1.20,7.35,10.20
MIRAJ	దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
T	11.15,2.15,9.15
Cinetown	మియాపూర్ - 11.15,6.15,9.15
MULTIPLEX BVK	ఎల్.బి.నగర్ 11.00,4.30
ASIAN	హన్మకొండ - 11.00,4.40,1015
GEETHA ASIAN	నిజామాబాద్ - 10.30,4.30,10.30
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2	ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES
ASIAN ENTERPRISES RELEASE

ఆత్మవిశ్వాసమే తోడుగా..

మంచాల : మంచాల మండల పరిధి నోముల గ్రామానికి చెందిన చింతకింది పార్వతీదేవి మహిళాస్వయం సహాయకసంఘాలు నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణలో భాగంగా మార్కెటింగ్ రీసోర్స్ పర్సన్‌గా పనిచేస్తున్నారు. అప్పట్లో కుటుంబ పరిస్థితులు అనుకూలించక ఏడవ తరగతితోనే చదువు ఆపేసింది. ఆ తర్వాత పెళ్లిచేసుకుని కొంతకాలం సాధారణ గృహిణిగానే ఉంది. 1996లో అప్పటి ప్రభుత్వం మహిళాసాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ డ్వాక్రాసంఘాల పేరుతో మహిళా స్వయంసహాయక పొదుపు సంఘాలను ఏర్పాటుచేసింది. ఈ డ్వాక్రాసంఘాల అంకురార్పణ తన జీవితాన్నే మలుపుతిప్పుతుందని పార్వతీదేవి ఊహించలేదు. డ్వాక్రా సంఘాల ఏర్పాటులో భాగంగా నోములలో నల్లపోచమ్మ పొదుపుసంఘం గ్రూపునకు పార్వతీదేవి లీడర్‌గా ఎంపికైంది. కొంచెం చురుగ్గా ఉంటూ తోటిమహిళలతో కలివిడిగా మాట్లాడడం పార్వతీదేవికి గుర్తింపును తీసుకువచ్చింది. తదుపరి కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం గ్రామసంఘాలు ఏర్పాటు చేయగా అధ్యక్షురాలిగా ఏడాది పాటు కొనసాగింది. ఇదే సమయంలో మండల కేంద్రంలో జరిగిన సభలు, సమావేశాల్లో తన వాగ్దాటితో మహిళా సమస్యలపై పార్వతీదేవి కనబర్చిన ఆసక్తి అందరి మన్ననలు పొంది 2005లో మండల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎంపికైంది. అయితే అప్పటికీ చదువుపై తనకున్న మక్కువతో ఓపెన్‌యూనివర్సిటీ ద్వారా ఇంటర్‌వరకు విద్యాభ్యాసం కొనసాగించింది. మొదట్లో సభలు, సమావేశాల్లో మాట్లాడాలంటే ఇబ్బంది కల్గినా క్రమేపీ బిడియం వీడి వేదిక ఏదైనా అనర్గళంగా ప్రసంగాలు చేసే స్థాయికి ఎదిగింది. మహిళా సమస్యలపై పార్వతీదేవికి ఉన్న ఆసక్తిని గమనించి అధికారులు మరింత ప్రోత్సహించారు. అమెరికా, గుజరాత్ బృందాలు ఇచ్చిన శిక్షణతో కెమెరామెన్‌గా మారి షాట్‌ఫిల్మ్ రూపకల్పన చేసేది. బాల్య వివాహాలు, మహిళల గృహహింస తదితర సామాజిక సమస్యలపై సహచర సభ్యులతో కలిసి పార్వతీదేవి రూపొందించిన డాక్యుమెంటరీని ఢిల్లీలో ప్రదర్శించారు. ఈ డాక్యుమెంటరీ అప్పటి రాష్ట్రపతి ముందు ప్రదర్శించి మన్ననలు పొందింది. అంతేగాక జిల్లాసమాఖ్య కార్యదర్శిగా ఎంపికై పలుమార్లు ఢిల్లీలో జరిగిన వేదికలపై ఉపన్యాసాలు ఇచ్చేది. 2006 నుంచి ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు సబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తూ మహిళా సమాఖ్యలకు మార్కెటింగ్ బాధ్యతలు అప్పగించగా అప్పటినుంచి పార్వతీదేవి మార్కెటింగ్ రీసోర్స్‌పర్సన్‌గా కొనసాగుతోంది.



సీఎం కేసీఆర్‌తో ఐకేపీ సంఘాల ప్రగతి నివేదిక వివరిస్తున్న పార్వతీదేవి(ఫైల్)

ప్రోత్సహించిన కుటుంబం..

పార్వతీదేవి భర్త చింతకింది చక్రపాణి టీడీపీలో జిల్లాస్థాయిలో పనిచేస్తున్నారు. వీరికి కూతురు హరిహర దీప, కుమారుడు పృధ్వీఫణీంద్రసాగర్‌లు ఉన్నారు. కూతురు బీఎస్సీ నర్సింగ్ అనంతరం ఎమ్మెస్సీ చదువుతోంది. కుమారుడు ఫణీంద్రసాగర్ బీడీఎస్ డెంటల్ చదువుతున్నాడు. కాగా కుటుంబం వెన్నుతట్టి పోత్సహించడంతోనే పార్వతీదేవి ఈ స్థాయికి చేరుకుందని చెప్పవచ్చు. మహిళాసమాఖ్యలో పనిచేస్తూనే దూరవిద్యద్వారా తన విద్యార్హతలను పెంచుకుంది. అందరిలా వంటింటికే పరిమితం కాకూడాదని భర్త వెన్నుతట్టి ప్రోత్సహించడంతో ఆమె లక్ష్యసాధనలో ముందుకు సాగిందని చెప్పవచ్చు. అయితే ఈ పరిణామక్రమంలో ఆమె అనేక కష్టాలు, సవాళ్లను ఎదుర్కొంది. అయినా ఓర్పుతో అన్నింటినీ సహిస్తూ లక్ష్యం దిశగా అడుగులు వేసింది.

మైకులో మాట్లాడాలంటే భయం వేసింది..



మొదట మైక్‌లో మాట్లాడాలంటే భయంగా ఉండేది. మధ్యలోనే అన్నీ మర్చిపోయేదాన్ని. తర్వాత అందరూ ధైర్యం చెప్పడంతో భయం పోయింది. నేను ఈ స్థాయికి చేరడానికి నాకుటుంబ ప్రోత్సాహమే కారణం. ముఖ్యంగా నా భర్త సహకారం మరువలేనిది. స్వశక్తితో ఎదిగేందుకు నిరంతర కృషి చేస్తే కుటుంబ ప్రగతితో పాటు సమాజానికీ సేవచేయగలుగుతామని తను ఎప్పుడూ అంటుంటారు.

- పార్వతీదేవి, మార్కెటింగ్ రీసోర్స్ పర్సన్

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మంగళవారం నగరంలో ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ చినంగి వెంకటేశం కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మత్స్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మంత్రిని కలిసినవారిలో నాయకులు చందర్, లక్ష్మయ్య ఉన్నారు. -పరిగి



సహకారానికి ముగుస్తున్న గడువు

▸▸ పాలకవర్గ కాలం పొడిగించే అవకాశం

కులకచర్ల: సహకార పాలకవర్గానికి జనవరి 30తో కాల పరిమితి ముగియనుంది. సహకార సంఘాల ఎన్నికలపై ఇంకా ప్రభుత్వం ఎటూ తేల్చడం లేదు. ఇటీవల సీఎం కేసీఆర్ సార్వత్రిక ఎన్నికలకు ముందే సహకార ఎన్నికలు జరుగుతాయని ప్రకటించడంతో పోటీపడే నాయకుల ఆశలు చిగురించాయి. సహకార సంఘం పాలకవర్గం గడువు నెల రోజులు మాత్రమే ఉంది. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి ప్రక్రియ ప్రారంభం కావల్సి ఉన్నా దాని ఊసేలేదు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాకపోవడాన్ని పరిశీలిస్తే పాలకవర్గ కాలాన్ని పొడిగించే అవకాశం కనిపిస్తుంది. 2013 జనవరి 31న, ఫిబ్రవరి 2న రెండు విడతల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. నిబంధనల ప్రకారం 2018 జనవరిలో ఎన్నికలు జరగాలి. కానీ ఎన్నికల హడావిడి కనిపించడం లేదు. కులకచర్ల సహకార సంఘం అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీంరెడ్డి ఎన్నికవుతూ వస్తున్నారు. ఈసారి అధికార టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి దక్కించుకోడానికి రాజకీయ సమీకరణాలు మొదలుపెట్టింది.

ఇప్పటికే డైరక్టర్ల వారీగా అభ్యర్థుల పరిశీలనను నాయకులు సేకరించారు. ఈ సారి సహకార సంఘాల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. జిల్లాల పునర్విభజనలో భాగంగా ఐదు గ్రామాలు మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలంలో విలీనమయ్యాయి. విలీనమైన గ్రామాల్లో 200 మందికి పైగా సభ్యులుగా ఉన్నారు. ఎన్నికలు నిర్వహిస్తే ప్రస్తుతం ఉన్న సభ్యులతోనే నిర్వహిస్తారా..? లేక విలీనమైన ఐదు గ్రామాల సభ్యులను కలుపుకొని ఎన్నికలు నిర్వహిస్తారా..? అనేది తేలాల్సి ఉంది. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తే మండల పరిధిలో మూడు పార్టీలు టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు పోటీపడే అవకాశం మెండుగా కనిపిస్తోంది.



కులకచర్ల సహకార సంఘ భవనం

పింఛన్ కోసం లబ్ధిదారుల పడిగాపులు

కులకచర్ల: పింఛన్ డబ్బుల కోసం స్థానిక తపాలా కార్యాలయం ఎదుట లబ్ధిదారులు నిత్యం పడిగాపులు కాస్తున్నారు. వారం రోజులుగా లబ్ధిదారులు తపాలా కార్యాలయానికి రావడం, సిబ్బంది డబ్బులు లేవని చెప్పడంతో లబ్ధిదారులు వెనుదిరిగి వెళ్తున్నారు. మంగళవారం కూడా లబ్ధిదారులు పింఛన్ డబ్బుల కోసం కులకచర్ల తపాలా కార్యాలయానికి వచ్చి చెట్ల కింద కూర్చున్నారు. డబ్బులు కొన్ని మాత్రమే వచ్చాయని, అందరికి ఇవ్వలేమని అధికారులు చెప్పడంతో చాలా మంది వెనుదిరిగి వెళ్లారు. తపాలా కార్యాలయ పరిధిలోని గ్రామాల్లో సైతం నేటికి పింఛన్‌ల పంపిణీ జరుగలేదు. గాధిర్యాల్ గ్రామ పరిధిలో పింఛన్ లబ్ధిదారులకు గత నవంబరు నెలకు సంబంధించిన పింఛన్ కూడా పంపిణీ కాలేదు. నగదు డబ్బులు రాకపోవడమే ఇందుకు కారణం అని అధికారులు చెబుతున్నారు. వారం రోజులుగా పింఛన్ కోసం తపాలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని, వెంటనే పింఛన్‌లు పంపిణీ చేయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



కులకచర్ల తపాల కార్యాలయం ఎదుట
చెట్టు కింద కూర్చున్న పింఛన్ లబ్ధిదారులు



రిలే దీక్షలో పాల్గొన్న కులకచర్ల సహకార సంఘం ఉపాధ్యక్షుడు వీరసింహారెడ్డి

'ఐదు గ్రామాలను కులకచర్లలోనే కొనసాగించాలి'

కులకచర్ల: మహబూబ్‌నగర్ జిల్లాలో విలీనమైన గ్రామాలు కులకచర్ల మండలంలోనే కొనసాగే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కులకచర్ల సహకార సంఘం ఉపాధ్యక్షుడు కొత్తపల్లి వీరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం మరికల్ గ్రామంలో నిర్వహించిన రిలే దీక్షల్లో ఆయన పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లాలోనే కొనసాగాలని మరికల్ గ్రామంలో చేపడుతున్న రిలే దీక్షలు 16వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాల పునర్విభజనలో భాగంగా మండల పరిధిలో నుంచి ఐదు గ్రామాలు మహబూబ్‌నగర్ జిల్లా నవాపేట్ మండలంలో విలీనమయ్యాయని, విలీనం తరువాత సంవత్సర కాలంగా విలీనమైన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, రామ్మోహన్‌శర్మ, కృష్ణచారి, రాజు, కృష్ణాజి, సత్తెయ్య, నర్సింహులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మరికల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజేందర్‌గౌడ్

కులకచర్ల: మరికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రాజేందర్‌గౌడ్ ఎంపికయ్యారు. మంగళవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ నూతన కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షుడిగా చెన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా హుసేన్, సంముక్త కార్యదర్శిగా కమ్మరి నీలం, కోశాధికారి మల్లేష్, శ్రీనివాస్ ఎంపికయ్యారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామని నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహ్మారెడ్డి, కృష్ణాజీ, కృష్ణచారి, కార్యకర్తలు పాల్గొన్నారు.



కులకచర్ల మండలం మరికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్‌తో కార్యకర్తలు



టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న ఎంపీడీవో, సంఘం నాయకులు

టీయూటీఎఫ్-2018 క్యాలెండర్ విడుదల

పరిగి: పరిగి ఎమార్సీ కార్యాలయ ఆవరణలో మంగళవారం సాయంత్రం టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయప్ప మాట్లాడుతూ, టీయూటీఎఫ్ క్యాలెండర్ బాగుందని పేర్కొన్నారు. పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. టీయూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, ప్రచార కార్యదర్శి ఎస్.రాజు, జిల్లా కార్యదర్శులు సిద్ధిరాజుప్రభు, గోపాల్ మాట్లాడుతూ, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పరిగి మండల పరిషత్ ఎదుట 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కరుణాకర్ మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలు రాజకీయ ఏజెండాగా మారాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.జైపాల్, పాండురంగాచారి, రాష్ట్ర నాయకులు మోయిజ్‌ఖాన్, శంకర్‌రావు, రామస్వామి, రాంచంద్రయ్య, రహీం, ప్రభు, జె.శ్రీనివాస్, బాలకృష్ణ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కులకచర్లలో: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తారిక్ అన్వర్ ఆధ్వర్యంలో మంగళవారం టీఎస్ యూటీఎఫ్ మండల క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. నీతి, నిజాయితీకి ఉపాధ్యాయులే మార్గదర్శకం అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో అబీబ్‌హైమద్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైపాల్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు రాములు, వెంకటయ్య, యూటీఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి'

పరిగి: పరిగిలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ, మంగళవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ గోవిందమ్మకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ తాలుకా అధ్యక్షుడు ఎం.నాగేశ్వర్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు యాదయ్య, బీకేఎస్ మండల అధ్యక్షుడు డి.బాబయ్య మాట్లాడుతూ, పరిగి ప్రాంతంలో కందిపంటను విస్తారంగా సాగు చేస్తారని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆయా సంఘాల నాయకులు చంద్రయ్య, శివకుమార్, శ్రీశైలం, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో బోధన అధ్వానం

● విద్యార్థులకు చదవడం, రాయడం రాకపోతే ఎలా...
● పాఠశాల తనిఖీలో సర్పంచ్, ఎస్ఎంసీ చైర్మన్

దోమ: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో మాతృ భాష తెలుగు, ఐదు ఎక్కాల వరకు చదవలేని దుస్థితి ఏర్పడిందని బుద్లాపూర్ సర్పంచ్ మాధవ్, పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బుద్లాపూర్ ప్రాథమిక పాఠశాలను సర్పంచ్, చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థులు ఎలా చదువుతున్నారని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 5వ తరగతి విద్యార్థులచే తెలుగు చదివించగా చదువలేని పరిస్థితి, 5 ఎక్కాల వరకు కూడా చెప్పలేని పరిస్థితి ఈ పాఠశాలలో ఏర్పడిందన్నారు. అందుబాటులో హెచ్ఎం లేకపోవడంతో ఫోన్‌లో మాట్లాడగా తాను దీర్ఘకాలిక సెలవులో ఉన్నానని పొంతన లేని సమాధానం ఇచ్చారన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యను అందిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి పరిస్థితి ఉందో ఇట్టే అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం'

కులకచర్ల: మారుమూల ప్రాంతంలో జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయమని అఖిల భారత బంజార సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌నాయక్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పుట్టపహాడ్ సరిహద్దు చీకర్లబండ తండాలో జైసేవాలాల్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు సంతోష్, సోమనాథ్, అనిల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంచుకోవాలి'

దోమ: సంస్కృతి, సంప్రదాయపరంగా ప్రతి ఒక్కరు భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలని గురునందుస్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గూడూరు వీరభద్రస్వామి ఆలయంలో ఆయా మండలాలకు చెందిన భక్తులు శివ మాలధారణ చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయిలో మహిళలు ముగ్గులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఐనాపూర్ సర్పంచ్ రాఘవేందర్‌రావు అన్నారు. ఐనాపూర్ ఉన్నత పాఠశాలలో సంతూర్ వెంకట సాయి ఏజెన్సీ ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. -దోమ



జాతీయ డ్రాప్‌రోబాల్ పోటీలలో జిల్లా విద్యార్థుల ప్రతిభ

రావిచెడ్‌కు చెందిన షాహినాజ్, షాద్‌నగర్‌కు చెందిన కడావత్ బిచ్చుకు మూడో స్థానం

కడ్తాల్ : జాతీయ స్థాయి డ్రాప్‌రో బాల్ పోటీలలో కడ్తాల మండలం రావిచెడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని షాహినాజ్ అత్యంత ప్రతిభ కనబరిచింది. మూడవ స్థానం దక్కించుకొని పాఠశాల ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటింది. మహారాష్ట్రలోని పర్భనిలో వారం రోజులపాటు నిర్వహించిన 8వ జాతీయ స్థాయి డ్రాప్‌రోబాల్ పోటీలలో పాఠశాలకు చెందిన 8వ తగరగతి విద్యార్థిని షాహినాజ్, 9వ తరగతి విద్యార్థి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. షాహినాజ్ పోటీలలో ప్రతిభ కనిబరిచి జాతీయ స్థాయిలో మూడో స్థానం దక్కించుకుంది. మంగళవారం పాఠశాల ఆవరణలో షాహినాజ్‌కు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎమ్.దేవేందర్ రెడ్డి, పిఈడి డాక్యానాయక్, ఉపాధ్యాయులు ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో రావిచెడ్ ఉపాధ్యాయులు



బిచ్చును అభినందిస్తున్న విజ్ఞాన్ కళాశాల ప్రన్సిపాల్ విశ్వనాథ్

'విజ్ఞాన్' విద్యార్థి ప్రతిభ

షాద్‌నగర్: మహారాష్ట్ర డ్రాప్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్భనిలో జరిగిన 8వ జాతీయ స్థాయి జూనియర్ డ్రాప్‌బాల్ ఛాంపియన్‌షిప్, 6వ ఫెడరేషన్ కప్-2017 పోటీలో షాద్‌నగర్ విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థి కడావత్ బిచ్చు ప్రతిభ కనపర్చారు. డిసెంబర్ 28 నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన పోటీల్లో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడని కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ్ తెలిపారు. విద్యార్థిని మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ విశ్వనాథ్, డైరెక్టర్లు కేపీ చారి, ఎల్. శ్రీనివాస్‌రావు అభినందించారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని వెలిజర్ల పంచాయతీలో గల వెంకన్నగూడ తండాకు చెందిన బిచ్చు విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.

స్మృతి సంకలన్ పోటీల్లో

వికారాబాద్ వాసుల ప్రతిభ

కూచిపూడిలో మొదటి స్థానంలో నిలిచిన అనూరాధ

నృత్యం, సంగీతంలో సత్తా చాటిన విద్యార్థులు

వికారాబాద్ అర్బన్ : న్యూఢిల్లీలో నిర్వహించిన స్మృతి సంకలన్ - 2017 పోటీల్లో వికారాబాద్ వాసులు తమ ప్రతిభ కనబరిచారు. కూచిపూడి ప్రదర్శన ఓపెన్ విభాగంలో వికారాబాద్ బాల కేంద్రం నృత్య శిక్షకురాలు అనూరాధ తన అపూర్వ ప్రదర్శనతో మొదటి స్థానంలో నిలిచింది. వికారాబాద్ బాల కేంద్రం విద్యార్థులు ముగ్గురు జూనియర్స్ విభాగంలో తమ ప్రతిభ చాటుకున్నారు. కూచిపూడి ప్రదర్శనలో జూనియర్స్ విభాగంలో ఎం.అక్షరకు ద్వితీయ, జి.తన్వీకి తృతీయ బహుమతులు వచ్చాయి. జానపద నృత్య ప్రదర్శనలో మనోజ్ఞకు తృతీయ బహుమతి రాగా, అక్షరకు కర్ణాటక సంగీతం తృతీయ బహుమతి వచ్చింది. పురవి సంస్కృతి కళా వికాస్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలు న్యూఢిల్లీ త్యాగరాజనగర్‌లోని సుభద్ర ఆడిటోరియంలో జరిగాయి. డిసెంబర్ 29 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు జరిగిన ఈ పోటీల్లో వికారాబాద్ బాల కేంద్రానికి చెందిన నలుగురు విద్యార్థులు పాల్గొనగా, ముగ్గురు విద్యార్థులు నృత్యం, సంగీతం విభాగాల్లో బహుమతులు గెలుచుకున్నారు.



అనూరాధ

